నవంబర్ 22 నుండి డిసెంబర్ 1 వరకు జరిగిన
శ్రీ సద్గురు దేవుల 33వ పుణ్యారాధన మహోత్సవ దృశ్యములు




దీక్షా స్వీకరణ, అఖండ శ్రీ రామనామ సంకీర్తన




పాదుకా ప్రదక్షిణ లక్ష నామార్చన - శ్రీ సద్గురు పాద పూజ

# సమర్థ సద్గురు

## ఆధ్యాత్మిక మాసపత్రిక

**శ్రీకాళీగార్డెన్స్ ఆశ్రమం - 522508, గుంటూరు జిల్లా**

ఫోన్ (0863) 2293645, 2293862, 2293206.

web : www.mathaji-babuji.org samardhasadguru@rediffmail.com

**సంపాదక వర్గము**

మిస్. పి. ఇందిరాదేవి
డా॥ యమ్. స్వర్ణముఖి
సి.వి. రమణ బాబు
పి.యస్.ఆర్.కె. ప్రసాద్
కె. మురళీ మోహన వర్మ

సంపుటి 41 సంచిక 6
పేజీలు 44
ఫిబ్రవరి 2022

5సం॥ల చందా రూ. 250
2సం॥ల చందా రూ. 120
సంవత్సర చందా రూ. 60
విడిప్రతి వెల...... రూ. 5

బ్యాంక్ డ్రాఫ్టు Y.S.C.K.P.M చారిటబుల్ ట్రస్ట్ ,
A/C సమర్థ సద్గురు ,పేరుతో డ్రా చేయండి.
M.O, బ్యాంక్ డ్రాఫ్టు పంపవలసిన చిరునామా
మేనేజరు
సమర్థ సద్గురు మాగజైన్
శ్రీకాళీగార్డెన్స్ - 522508, నంబూరు
గుంటూరు జిల్లా

Printed and published by C.V. Ramana Babu on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh and Published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, Editor PALURI SIVA RAMA KALI PRASAD

**ఈ సంచికలో** ............................ ....... **పేజీ**

దాశరథీ శతకము ............................ ..........4
శ్రీబాబూజీ ఉవాచ........................................ 5
అమ్మమాట.................................... ............ 9
అగస్త్య హృదయం ....................... ..............11
హనుమంతుని తోకలో గంట .............13
సర్వ సమర్పణ ....................................................15
శ్రీకృష్ణ పరమాత్మ చివరి సందేశం...17
శ్రీకాళీగార్డెన్స్ కార్యక్రమాలు .....................20
వేణువు ..............................................................21
దుష్టి నేర్పిన గుణపాఠం .............................25
కైవల్యోపనిషత్ ... ..........................................27
రహస్యం ..........................................................29
శ్రీనిత్యానంద సరస్వతి స్వామి ...............33
నిరీక్షణ .............................. ................................35
సమర్థ సద్గురునాధుని దివ్యచరిత్ర.....37
విష్ణు కథలు ....... ............................ ....................39
ప్రార్థన ప్రాముఖ్యత .................................... 41

## దాశరథీ శతకము - భద్రాచల రామదాసు

19) **పండిత రక్షకుం డఖిల పాపవిమోచను డబ్జసంభవా**
**ఖండల పూజితుండు దశకంఠ విలుంఠన చండకాండకో**
**దండకళా ప్రవీణుడవు తావక కీర్తి వధూటి కిత్తుపూ**
**దండలు గాగ నా కవిత దాశరథీ కరుణాపయోనిధీ!**

భావం - పండిత రక్షకుడవు, పాపములను పోగొట్టువాడవు, బ్రహ్మేంద్రాదులచే పూజింప బడువాడవు, రావణాసురుని సంహరించిన వాడవు అగు నీ కీర్తి కన్యకు నా కవిత్వమును పూదండ వలె ఇచ్చెదను దాశరథీ కరుణాపయోనిధీ!




*సింగిలీకలు అంటే ఎవరు?
*జ్ఞానికి, అజ్ఞానికి కలిగే వైరాగ్యములో తేడా ఏమిటి?
*వేశ్య ఏ పాపమూ చేయనిది ఎలా అయింది?
*కవి అంటే అసలు అర్థం ఏమిటి?
*గురువుగారు గొల్లవాడిని ఛీ!పో! అని ఎందుకు అన్నారు?
*సిద్ధయ్యకు చిత్తోపరతి సుఖము ఎలా లభించింది?
*కృష్ణుడు గాలివానలో ఇంటిపైకప్పు మీద కూర్చుని ఏం చేస్తున్నాడు?
*తనను వైష్ణవులు దండిస్తే కబీరు ఏమని భావించాడు?
*రాధకు ఎవరిపై అసూయ కలిగినది?
*హారతిని నిర్లక్ష్యం చేసినవారికి తమ తప్పు ఎలా తెలిసింది?

***సమాధానాలు లోపలి పేజీలలో ............................***

# శ్రీ బాబూజీ ఉవాచ

- కీ.శే. పరాశర ప్రసాద్

11-12-1980

ఈరోజు రాత్రి ఆశ్రమానికి చేరేసరికి 8గం॥లు అయింది. శ్రీ బాబూజీ పైకి పిలిచేసరికి 10 గం॥లు దాటింది. అంతకుముందు శ్రీ బాబూజీ ఈరోజు ఉదయం రామదాసుగారి గురించి చెప్పారు. ఉపన్యాసము చాల బాగుంది అన్నారు అందరూ. ఆంధ్రప్రభ ఎడిటర్‌గారు దానికి ముగ్ధులయ్యారు. ఆ ఉపన్యాసాన్ని వెంకటరత్నంగారు చదివారు. ఇంతలో వెంకటరత్నంగారు మహాత్ముల మహిమల్ని విమర్శిస్తూ ఒక ఉత్తరం పడింది బాబూ! అంటూ ఆ ఉత్తరాన్ని చదివారు.



ఇంతలో రాజుగారు బాబుగారిని 'మహిమలు చూపించటం వలన భక్తి ఎక్కువవుతుంది కదా?' అని ఒక ప్రశ్న అడిగారు.

"నీలో ఏమైనా ఎక్కువయిందా? మీరు ఇదివరలో నవరాత్రులకు పూర్వం వచ్చినపుడు, ఇక్కడనుంచి బయలుదేరగానే ఎక్కడనుండి డ్రింక్ ప్రారంభించారు?' అన్నారు.

చాలాసేపు రాజుగారు కొంచెం తడబడుతూ సమాధానాలు చెప్పారు. 'చెప్పండి, ఫర్వాలేదు. అది మీకు మేలే చేస్తుంది' అన్నారు శ్రీ బాబూజీ. 'బెజవాడ నుంచి మొదలుపెట్టాను' అన్నారు రాజుగారు.

'మంగళగిరిలో, షాపులో డ్రింకును చూడగానే ఏమని అనిపించింది? వెంటనే తీసుకోవాలనిపించలేదా?' అన్నారు శ్రీ బాబూజీ. 'అవును' అన్నారు రాజుగారు. 'మరి నవరాత్రులు అయిన తరువాత డ్రింకు మానేశారు కదా! ఇప్పుడెలా అనిపిస్తోంది? మీ మనస్సు దానిమీదకే పోతోందా?' అని ప్రశ్నించారు. 'లేదు బాబు' అన్నారు రాజుగారు.

"ఇప్పటి స్థితి బాగుందా లేక అప్పటి స్థితి బాగుందా? ఈ స్థితిలోనే

మనస్సుకు శాంతి ఉంటుంది కదూ" అన్నారు శ్రీ బాబూజీ. "నిశ్చయంగా అంతే బాబూ" అన్నారు రాజుగారు.

"మీరేమీ బాధపడకండి. నేను మిమ్మల్ని విమర్శించాలి అన్న దృష్టితో అడగటంలేదు. మిమ్మల్ని నలుగురిలో కించపరచాలని లేదు" అన్నారు శ్రీ బాబూజీ. కాబట్టి "మహిమలు చూపించటం వలన భక్తి పెంపొందించడం అనేది కూడ అంతమాత్రమే నిజము. అది మీ పూర్వస్థితితో సమానం. ఇప్పటి స్థితియే యథార్థమైనది. అంత తేడా వుంటుంది. పూర్వస్థితిలో తాత్కాలికమైన ఆనందం పొందినా, సుఖము, శాంతి లేదు. ఇప్పటి స్థితిలోనే మనస్సు శాంతిని పొందుతుంది" అని శ్రీబాబూజీ వెంకటరత్నం గారిని వ్యాసం చదవమన్నారు.

ఎక్కడో కాశిలో తురుష్క కుటుంబంలో జన్మించిన కబీరు భద్రాచలంలోనున్న గోపన్న అనబడే రామదాసును తరింపచేయటానికి వచ్చాడు. రామదాసు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. కబీరును వైష్ణవులు ఆలయంలో ప్రవేశించినందుకు దండించారు. అయినప్పటికి కబీరు శ్రీరామచంద్రుడిని ప్రార్థించి, "ప్రభూ! నీ ఆజ్ఞమేరకు ఇక్కడికి వచ్చాను. నువ్వు పొమ్మంటే వెళ్ళిపోతాను" అన్నాడు. ఆ తరువాత ఆ వైష్ణవులు కబీర్‌గారిని మళ్ళీ దండిస్తారు. అయితే వారికేం తెలుసు? ఆ కబీరుయొక్క విశిష్టత. ఆయన మహాజ్ఞాని. అప్పుడు అనుకుంటాడు ఆ మహాత్ముడైన కబీర్, 'ఎక్కడో కర్మబీజం మిగిలిపోయింది. దాన్ని ఈ విధంగా అనుభవింపచేస్తున్నావా ప్రభూ! నీ లీలలు ఎవరి ఊహకూ అందనివి.' కబీర్ రామదాసుకు తారకమంత్రోపదేశం చేశాడు.

రామదాసుగారు భద్రాద్రిలో ఉన్న ప్రభుత్వ ఖజానాలో ఆరులక్షల ధనవ్యయంచేసి, రామాలయం నిర్మిస్తాడు. ఆజ్ఞ లేకుండా కట్టిన దానికి ప్రతిఫలంగా గోల్కొండ నవాబు తానీషా రామదాసుని జైలులో పెట్టి హింసిస్తారు. ఎంత హింసించినా రామదాసు తొణకడు, బెణకడు. ఈ హింసలన్నీ ప్రభువే అనుభవిస్తున్నాడు. ఈ దేహము నాది కానపుడు నాకేమిటి బాధ అనుకుంటాడు. ఇంతలో కబీర్ తన శిష్యునికి ఒక చివరి పరీక్ష పెడతాడు. తానీషా వద్దనుండి ఒక రాయబారం రామదాసు వద్దకు తీసుకొని వచ్చారు. 'రామదాసూ! నీవు నిర్మించిన ఆలయాన్ని

స్కూలుగా మార్చే పక్షంలో నిన్ను విడుదలచేసి, నీ ఉద్యోగం నీకు ఇవ్వటానికి తానీషా చక్రవర్తి అంగీకరించాడు' అంటాడు కబీర్‌దాస్.

అప్పుడు రామదాస్ తన గురుదేవుని చూసి 'ప్రభూ! ఎందుకు నన్ను పరీక్షిస్తారు? ఈ తుచ్ఛమైన శరీరంకోసం శ్రీరామచంద్రుని ఆలయాన్ని నిర్మూలించటమే! వద్దు అని తిరస్కరిస్తాడు. అది అసలైన గురుభక్తి. అటువంటి పరీక్షలకి నిలబడాలి. పరీక్షల్లో అపజయం పొందితే పతనం తప్పదు. అటువంటి పరీక్షలొచ్చినపుడే మనస్సును నిగ్రహించుకోవాలి. అప్పుడు మనస్సు వికలమైతే శాంతి ఉండదు. పతనం తప్పదు. ఇంక కల్పాంతంవరకు మనసు నిలవదు.

"చూడండి, రాజుగారీమధ్య ఒక స్వాములవారిని కలిశారు. నిజమేనాండి?" అన్నారు శ్రీ బాబు. రాజుగారు సందేహించారు. "చెప్పండి, ఫర్వాలేదు" అన్నారు శ్రీ బాబు. "మీరు ఆ స్వాములవారిని మీ ఇంటికి పిలిచారు. ఆయనతో సభాషించారు. ఆయన పాదాలకు నమస్కరించారు. ఆయనకు వస్త్రాలు, దక్షిణ ఇచ్చారు. ఇది నిజమా? కాదా?" అని ప్రశ్నించారు శ్రీ బాబూజీ.

'అవును బాబూ'. 'మా ఇంటికి ఆయనే వస్తానన్నారు బాబు' అన్నారు రాజుగారు. "పోనీ, ఆయనే మీ ఇంటికి వచ్చాడు అనుకుందాం. మీరు నమస్కరించి, ఆయనకి వస్త్రాలు, ధనం ఇచ్చినమాట నిజమేకదా? ఏమిటి? మాట్లాడరేం?" అన్నారు శ్రీ బాబూజీ. "ఆయనతో మీరు ఏమి సంభాషించారు?" "ఆయన హిమాలయాలనుంచి వచ్చారు బాబూ! ఏమన్నా విశేషాలు చెప్తారేమోనని, ఇంటికి రమ్మన్నాను" అన్నారు రాజుగారు.

"భార్య, భర్తకన్నా వేరెవరికైనా ఎక్కువ చనువిస్తుందా? లేక నీ భార్యవద్ద పొందినదానికి విరుద్ధంగా ఇక ఏ వేశ్య వద్దనైనా పొందుతావా? ఏ స్త్రీలోనైనా నీవు పొందేది ఒకటేకదా! దానిలో ఏమన్నా తేడా ఉందా? దేనివల్ల సుఖం, శాంతి? అలాగే గురుదేవుడిని కాదని వేరొక స్వామిని దర్శించటం వలన వచ్చేది ఏమిటి?

నేను మిమ్మల్ని దర్శించవద్దని అనటంలేదు. అయితే మీరు ఆయనను అలా దర్శించినపుడు మీలో ఒక విషబీజం

నాటేడనుకుందాం. అప్పుడునువ్వు ఏమైపోతావు? నీ మనస్సేమవుతుంది? ఒక్కసారి నీ మనస్సు వికలమైతే నీ గతేమిటి?" అన్నారు శ్రీ బాబూజీ. కాబట్టి సాధకుడు ఎప్పుడూ ఒకే దృక్పథంతో వుండాలి. మనస్సుని నిగ్రహించుకోవాలి.

అప్పుడు రాజుగారు మళ్ళీ మాట్లాడుతూ, "మా ఇంట్లో మేము ఆయనతో మన ఉపన్యాసాల గురించే మాట్లాడాము బాబూ! ఆ స్వాములవారు ఉపన్యాసాలు బాగున్నాయి అన్నారు. అంతేకాక మీ బొమ్మ చూసి నమస్కరించారు బాబూ" అన్నారు రాజుగారు.

అప్పుడు శ్రీ బాబూజీ తిరిగి మాట్లాడుతూ, "అలా బొమ్మ అనవచ్చా? బొమ్మ అంటే అర్థమేమిటి? గురుదేవుణ్ణి బొమ్మ అంటే నీ విశ్వాసం ఎంత సన్నగిల్లిందన్నమాట? వాక్కు చాలా ముఖ్యమైనది. వాక్శుద్ధి అవసరం. దాని ద్వారా ఆకాశం, దానిద్వారా వాయువు, దానిద్వారా అగ్ని, అగ్నిద్వారా జలం, దానిద్వారా పృథ్వి శుద్ధి చెందుతుంది. పృథ్వి ద్వారా ఆహారపదార్థములూ, ఆహారం ద్వారా మనలోని అన్నమయకోశాలు మొదలుగా గల పంచకోశాలన్నీ శుద్ధి చెందుతాయి. ఈ విధంగా అంతఃకరణ శుద్ధి చెందిన మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. వాక్కు అంతటి విశిష్టమైనది. వాక్కు శుద్ధి చెందనిదే మనస్సు శుద్ధి చెందదు.

వాక్శుద్ధి కలిగినవాడికి బొమ్మ తత్వము లేదు. దేహభావన వుండదు. అదే జ్ఞానస్థితి. శ్రీ బాబూజీ వడాలి పిన్నిగారిని ఉద్దేశించి 'మా నాన్నగారు స్వర్గస్థులైనప్పటి సంగతి చెప్పు' అన్నారు.

వడాలి పిన్నిగారు మాట్లాడుతూ, 'శ్రీ పరశురామయ్యగారు దేహాన్ని చాలించేముందు నాకు దేహమేలేదు అన్నారు' అని చెప్పారు.

## అమ్మ మాట

- రమణ ప్రసాద్

### *గురుసేవా విధానము*

గురుదేవుని ఆశ్రయిస్తే ఎన్ని లాభాలు ఉంటాయో 'శ్రీ సీతా రామాంజనేయ సంవాదం' అనే గ్రంథంలో చెప్పబడుతోంది - **గురు పదాంభోజముల్ గొలువక కల్గునే ప్రవిమల వైరాగ్య భాగ్య మహిమ?** శ్రీ గురుదేవులు బోధ చెపుతుంటే సభలోని వారు, "అబ్బ! నా గురించే చెప్పారు. నన్ను వుద్దేశించే చెప్పారు" అని మనం అనుకోలేదా. శ్రీ బాబూజీ వారి వాక్కు మహా మంత్రం. ఎవరి పాత్రను బట్టి వారికి గురుదేవుల సందేశం అందుతుంది. అటువంటి మహనీయులను ఆశ్రయించని వారికి ప్రవిమల వైరాగ్యం ఎలా అబ్బుతుంది? నిత్యానిత్య వివేక దృష్టితో తత్త్వ విచారణ చేస్తే వైరాగ్యం కలుగుతుంది.



**గురు పాద తీర్థంబు గొనకున్న కల్గునే జ్ఞాన విజ్ఞాన యోగానుభవము?**

జ్ఞానం అంటే విషయ జ్ఞానం కాదు. పునర్జన్మ లేకుండా చేసే జ్ఞానం. దానిని పొందాలంటే గురుపాద తీర్థం తీసికోవాలి. తద్వారా విజ్ఞానం కలుగుతుంది. యోగం సిద్ధిస్తుంది. యోగం అంటే చిత్త వృత్తి నిరోధము. విజ్ఞానం వల్ల గురు పదం (మోక్షం) సిద్ధిస్తుంది.

**గురు సుప్రసాదంబు గొనకున్న గల్గునే ప్రతిలేని చిత్తోపరతి సుఖంబు?**

వీర బ్రహ్మేంద్ర స్వామి వారికి నలుగురు కొడుకులు. వారు ఆధ్యాత్మికంగా అంతగా పైకి ఎదగలేకపోయారు. ఆయన వద్ద సిద్ధయ్య అనే శిష్యుడు ఉన్నాడు. ఆయన గురు ఆజ్ఞా పాలన చేయటంలో దిట్ట. వీర బ్రహ్మేంద్రులు అతడిపై చూపించే ప్రేమను గమనించిన ఆయన పుత్రులు అతని పట్ల అసూయ చెందారు. ఇది కనిపెట్టిన బ్రహ్మేంద్రుల వారు వారందరికీ ఒక పరీక్ష పెట్టారు. అక్కడ చచ్చి పడి కంపు కొడుతున్న కుక్కను చూపించి, "మీలో ఎవరు ఆ కుక్క మాంసాన్ని భుజిస్తారో వారికి జ్ఞానం సిద్ధిస్తుంది" అన్నారు. ఆయన కొడుకులు అసహ్యించుకొని ఎవ్వరూ ముందుకు రాలేదు. సిద్ధయ్య "ఇది నా మహాభాగ్యం" అని ఆప్యాయంగా దానిని భుజించాడు. అది ఘుమ ఘుమలు వెదజల్లే మధురాహారంగా మారింది. సిద్ధయ్యది నిజమైన గురుభక్తి కనుకనే అతనికి చిత్తోపరతి సుఖం లభించింది.

**గురు తత్త్వమాత్మ గన్గొనకున్న గల్గునే నిరతిశయంబైన పరమ పదము?**

ఒక ఆశ్రమంలో గురువుగారు శిష్యులకు బోధ చేస్తూ ఉండేవారు. ఆ ప్రక్కనే ఆవులను మేపుతున్న ఒక గొల్లవాడు ఎంతో శ్రద్ధగా ఆ బోధను ఆలకించేవాడు. ఇది శిష్యులకు కిట్టలేదు. వీరికి గుణపాఠం నేర్పాలి. గొల్లవాని శ్రద్ధా భక్తులు శిష్యులకు తెలియజేయాలి. ఒకరోజు గొల్ల వాడివైపు కోపంగా చూసి, 'ఛీ ఫో! ' అన్నారు. అతడు వెళ్లిపోయాడు. గురువుగారు అతడిని తిట్టినందుకు శిష్యులు సంబరపడ్డారు. ఆ తరువాత కొన్నాళ్లకి గొల్లవాడు మళ్లీ కనిపించాడు. గురువుగారు, 'ఏరా మళ్లీ వచ్చావు?' అన్నారు. శిష్యుడు గురువుగారికి నమస్కరించి, మీరు చెప్పినదానిని బాగా విచారించి, మీరు, 'నాలోని అవగుణాలని పొమ్మన్నారు' అని గ్రహించి నాలో ఉన్న అవగుణాలను తీసివేసుకొని మీ సన్నిధికి వచ్చాను ప్రభూ!' అన్నాడు. గురువుగారు సంతోషించి అతడిని తన శిష్యుడిగా స్వీకరించాడు.

**అట్లు గావున విద్యార్థియైన యోగి వినయ భయభక్తులెదలోన బెనగొనంగ**

**నల చతుర్విధ శుశ్రూషలాచరించు కొనుచు ననిశంబు గురువుల గొలుచు ననఘ ॥**

కాబట్టి సచ్ఛిష్యుడు అయినవాడు వినయ భయ భక్తులతో గురువును ఆశ్రయించి ఆయనకు చతుర్విధ శుశ్రూషలు చేసి గురు అనుగ్రహానికి పాత్రుడు కావాలి.

అర్థ శుశ్రూష, అంగ శుశ్రూష, భావ శుశ్రూష, ఆత్మ శుశ్రూష - అని చతుర్విధ శుశ్రూషలు. ఈ శుశ్రూషలు 'అంతటా నా గురుదేవుడే వున్నాడ'ని భావించి చేయాలి. ఎక్కడెక్కడ వారు తత్త్వ ప్రచారం చేశారో దానిని విస్తరించాలి. అటువంటి శుశ్రూషలకు గురుదేవుడు ఆనందిస్తాడు.

సత్య పరిశోధన - అన్నిటిలో ఉన్న సత్య వస్తువును శ్రీగురుదేవులు ఎలా అందించారో దానిని అక్షరాల నడుచుకోవాలి. జన్మకు, కర్మకి కారణమైన గుణాలను తొలగించుకోవాలి. స్వధర్మం నిర్వర్తిస్తూ, మనస్సును రానీయకుండా భగవన్నామం తైలధారలా చేయాలి. ఆ నామం పైన నీ మనస్సు నిలవాలి.

అట్టి గురుదేవులను ఎలా మరుస్తాం, అంతటా వారే నీ ఆత్మస్వరూపమై ఉంటే ? అంతటా గురుస్వరూపమే నిండి వుంది. అటువంటి గురుదేవుల నీడలో మనం బ్రతుకుతున్నాం. మనలోని సందేహాలను తీర్చి మనను సక్రమమైన మార్గంలో నడిపిస్తున్నారు శ్రీగురుదేవులు. మనకు అట్టి శక్తిని, భక్తిని, ఆత్మ జ్ఞానాన్ని ప్రసాదించెదరు గాక సుఖీభవ!

# అగస్త్య హృదయం

గత సంచిక తరువాయి - వారణాసి కాళీ ప్రసాద్ U.S.A

**ఆతపీ మండలీ మృత్యుః పింగళ స్సర్వతాపనః**

**కవిర్విశ్వో మహాతేజా రక్తః సర్వ భవోద్భవ ః॥**

తాత్పర్యము - మండలాకారములో ప్రకాశిస్తూ జగత్తుకు వేడిమిని అందించువాడునూ, పింగళవర్ణములో ఉదయిస్తూ, మధ్యాహ్న సమయంలో జీవులను తపింపజేసి మృత్యురూపమును ధరించిన కాల స్వరూపుడు, సకల శాస్త్ర పారంగతుడై, భూత, భవిష్యద్వర్తమానము లన్నీ తెలిసినవాడు, విశ్వమంతటినీ తన తేజస్సుతో నింపి, సకల జీవరాసుల పుట్టుకకు మూలకాణమై వాటియందు అనురక్తి కలిగి యుండువాడు.

ఈ శ్లోకము ద్వారా అగస్త్యులు ఉదయాస్తమానములతో జీవులను ఉద్ధరించే సూర్యభగవానుడినే కాక, సృష్టి స్థితి లయములకు ఆధారమైన గురుపరబ్రహ్మ స్వరూపమును ఆవిష్కరిస్తున్నారు. దీనికి సారూప్యమైన శ్లోకం భగవద్గీతలోని రాజవిద్యారాజగుహ్యయోగంలో కనిపిస్తుంది.

**తపామ్యహం వర్షం నిగృహ్ణామి ఉత్సృజామిచ।**

**అమృతం చైవ మృత్యుశ్చ సదసచ్చాహం అర్జున॥**

'అర్జునా! నేను సూర్య కిరణములచే తపింపజేస్తున్నాను. వర్షమును కురిపిస్తున్నాను, నేనే మృత్యు స్వరూపుడను. అదేవిధంగా సద్వస్తువును, అసద్వస్తువును కూడా నేనే' - అని గీతాచార్యులు శెలవిచ్చారు. పింగళ సర్వతాపనః - అదేవిధంగా అనంత తత్వముతో ప్రకాశిస్తున్న గురుదేవులే సర్వజీవుల సృష్టి స్థితులకు **భూతకృత్, భూతభృత్** కారణమవుతున్నారని ఇక్కడ అగస్త్యులు వివరిస్తున్నారు. ఆ గురుమూర్తియే సాధనా మార్గమునకు అడ్డుపడే అరిషడ్వర్గముపై కన్నెర్ర చేసి, **పింగళః** వాటిని తపింపచేసి నాశనం చేయగలరన్న విషయమును తెలియజేస్తున్నారు.

**కవిః** అన్న శబ్దమునకు అన్నీ తెలిసినవాడు అని అర్థము. భూత భవిష్యత్ వర్తమానములను తెలిసికొని, మనలను నిరంతరమూ కాపాడుతున్న సద్గురుదేవులకే అది చెల్లు. **ఓం సర్వజ్ఞాయ నమః** అని మనం

కొలుచుకునే సద్గురుదేవులు, ఎంతోమంది మనస్సులలో అనుకునే మాటలను బయటపెట్టడము, భవిష్యత్తులో జరగబోయే ప్రమాదముల నుండి కాపాడటమూ మనకు చిరపరిచితములే! 'మీది తెలియని బాధ, నాది తెలిసిన బాధ' అని ప్రకటిస్తూ శ్రీబాబూజీ ఎంతోమందిని ఆదుకొన్న సందర్భములు అనేకము. **కవిం కవీనాం ఉపమశ్రవస్తవం** అని గురుగణపతి రూపములో ఆరాధించుకునే గురుదేవులు వారికి వారే సాటి అన్న సంగతిని అగస్త్యులు గుర్తుచేస్తున్నారు.

**రక్తః** అన్న సంబోధన అనురాగమును తెలుపుతున్నది. అయితే అది ప్రాపంచిక సంబంధ బాంధవ్యముల మమకారముతో కూడినది కాక, అవిభక్తమైన జీవాత్మ మరియు పరమాత్మల యొుక్క అనురాగమును సూచిస్తోంది. **సర్వ భవోద్భవః** అంటూ సకల జీవరాశుల యొుక్క పుట్టుకకు కారణమైన పరమాత్మయే తిరిగి ఆ జీవకోటిని వుద్ధరించడానికి పూనుకొని గురు రూపంలో అవతరించి అవ్యాజమైన ప్రేమ, అనురాగములను చూపిస్తారని **రక్తః సర్వ భవోద్భవః** అన్న ప్రస్తావన వివరిస్తోంది.

ఈ విధంగా గురుదేవుల సర్వజ్ఞత్వముతోపాటు శరణాగతులకు నిరంతర రక్షణ కలిగించే గురుతత్వమునూ వారి అపారమైన ప్రేమనూ ఈ శ్లోకం ద్వారా అగస్త్యులు నిగూఢంగా వివరిస్తున్నారు.

- సశేషం

## శ్రద్ధాంజలి

శ్రీబాబు చిరకాల భక్తులు, ఏలూరు వాస్తవ్యులయిన శ్రీ భోగరాజు కోదండరామయ్యగారు 31-12-2021శుక్రవారం నాడు శ్రీసద్గురు సాయుజ్యం పొందారు. వీరి వయస్సు 66 సంవత్సరాలు. సద్గురుదేవులు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించెదరు గాక! వీరి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాము.

# హనుమంతుని తోకలో గంట

సేకరణ - సంతోష్ కుమార్

రామభక్తుడు, భయనివారకుడు, అభయప్రదాయకుడు అయిన హనుమంతుని విగ్రహం లేని ఊరు ఈ భారతదేశంలోనే లేదు. గదను పట్టుకున్న వీరాంజనేయునిగా, చేతులు జోడించివున్న దాసాంజనేయునిగా, అభయముద్రతో అభయాంజనేయునిగా, రామనామస్మరణాసక్తుడైన ప్రసన్నాంజనేయునిగా, లక్ష్మణ ప్రాణదాత అయిన సంజీవనగిరిధారిగా వివిధ రూపాలలో దర్శనమిస్తాడు ఆంజనేయుడు. అయితే వీటన్నిటికంటే విశిష్టమైన రూపం - తోకలో గంటను ధరించిన హనుమ రూపం అని పెద్దలు చెబుతారు. హనుమంతుని తోకలో వుండే గంట వెనుక వున్న ఆసక్తికరమైన పురాణకథను తెలుసుకున్నవారికి కొండంత పుణ్యం, సముద్రమంత ఆనందం, రండి ...... హనుమంతుని వాల గంట కథ తెలుసుకుందాం!!

అది శ్రీరామ వనవాస ఘట్టం. తండ్రి దశరథుడు పినతల్లి కైకమ్మకు ఇచ్చిన మాట ప్రకారం, తమ్ముడు భరతునికి పట్టాభిషేకం కోసం తాను అడవులకు వచ్చాడు శ్రీరాముడు. తోడుగా సీతమ్మతల్లి, నీడగా లక్ష్మణుడు! మునుల దర్శనాలతో, ఋషిపుంగవుల దివ్యోపదేశాలతో, పచ్చపచ్చని పరిసరాలతో సాగుతున్న వనవాసంలో అనుకోని ఘటన - సీతమ్మ అపహరణ.

ప్రాణప్రదురాలైన భార్యను వెదకుతూ బయలుదేరిన రామచంద్రునికి వానరులైన సుగ్రీవుడు, హనుమంతునితో స్నేహం కుదిరింది. వానర రాజుగా అన్న స్థానంలో కూర్చున్న సుగ్రీవుడు సీతమ్మజాడ కనిపెట్టడానికి వానరులను నలుదిక్కులా పంపించాడు. రావణ లంకలో వున్న అమ్మజాడను హనుమ కనిపెట్టాడు. యుద్ధం తప్ప వేరు మార్గం లేదని నిర్ణయించిన రాముడు కపిసైన్యాన్ని భల్లూక పటాలంతో జతకూర్చాడు. శ్రీరామునికి సహాయం కోసం యుద్ధానికి సిద్ధపడ్డాయి కోతులు, ఎలుగుబంట్లు ........ యుద్ధమంటే విహార యాత్ర కాదు కదా! హోరాహోరీ పోరాటంలో నెగ్గెదెవరో? నేలకూలేదెవరో? ఎవరికి తెలుసు? ఒక్క భగవంతునికి తప్ప!

రాక్షసులతో యుద్ధానికి వెడుతున్న తమవాళ్లను కడసారిగా కన్నుల నిండుగా చూసుకుంటున్నాయి వానర కుటుంబాలు. ఒకవైపు స్వామి కార్యం, మరొకవైపు పేగుబంధం - ఈ రెంటికీ నడుమ జరుగుతున్న ఘర్షణలో స్వామికార్యానికి పూనుకున్నారు వానరవీరులు. కన్నీరు కారుతున్నా 'విజయోస్తు! దిగ్విజయోస్తు!' అని అంటున్నారు కుటుంబ సభ్యులు. ఈ దృశ్యాన్ని చూసిన రాముడు కదిలిపోయాడు, కరిగిపోయాడు. తన కన్నులలోని చెమ్మను కనిపించనీయకుండా జాగ్రత్త పడ్డాడు. తుది వీడ్కోళ్ళు ముగిసాయి. సైన్యం సర్వసన్నద్ధంగా వుంది. అప్పుడు లేచాడు రాముడు 'ఓ వానర వీరులారా! ప్రాణాస్పదులైన మీ బిడ్డలను, భర్తలను, సోదరులను, బంధువులను నా కోసం, నా స్వార్థం కోసం జరుగబోయే యుద్ధానికి పంపిస్తున్నారు. మీ నిస్వార్థతకు నా నమోవాకాలు. నేను అఋణిని. ఎవరి ఋణాన్నీ వుంచుకోకూడదనే నియమం కలిగినవాడను. కనుక, ఇదే నా వాగ్దానం - యుద్ధానికి ఎంత మందిని తీసుకువెడుతున్నానో, అంతమందితోనే వెనక్కి తిరిగి వస్తాను' అన్నాడు.

జనన-మరణాల చక్రాన్ని ఛేదించగల ఏకైక శక్తి చక్రధారి. ఆ చక్రధారే నేడు కోదండధారియై వాగ్దానం చేశాడు. రాముడన్నమాట ఎన్నటికీ పొల్లుపోదు. తమవారంతా తప్పక క్షేమంగా తిరిగి వస్తారన్న ఆనందంతో జయఘోషను చేసింది వానర జాతి. రామసేవ కోసం కదలిన కపిసైన్యంలో సుగ్రీవుడు, ఆంజనేయుడు, అంగదునివంటి మహోన్నత కాయులతోబాటు 'సింగిలీకలు' అని పిలువబడే పొట్టి పొట్టి మరుగుజ్జు కోతులు కూడా వున్నాయి. ఈ సింగిలీక కోతులు కేవలం ఒక్క అడుగు మాత్రమే పొడవు వుంటాయి. వాటికి ఎలాంటి ఆయుధాలూ వుండవు. పదునైన పళ్ళు, వాడియైన గోళ్ళు - ఇవే వాటి ఆయుధాలు. కొన్ని వందల సింగీలికలు గుంపుగా కలిసి ఒక శత్రువుపై దాటి చేస్తాయి. పళ్ళతో కొరికి, గోళ్ళతో రక్కి చంపుతాయి. ఇదే వాటి యుద్ధ తంత్రం.

వీరి ప్రతీకగా ఇక్కడ తోకతోగంట కట్టి వున్న ఆంజనేయస్వామి గుడిలో ప్రజలు స్వామివారికి పూజలు చేస్తారు.

- సశేషం

## సర్వ సమర్పణ

- ఎన్. కుట్టీ

కొంతమంది యాత్రీకులు శ్రీశైలం వెళ్ళి శ్రీ మల్లికార్జున స్వామి దర్శనం చేసుకుని, వారి స్వగ్రామానికి తిరుగు ప్రయాణం చేపట్టారు. మార్గ మధ్యంలో ఒక చోట వారు ఒక దృశ్యాన్ని చూశారు. ఇద్దరు వృద్ధ దంపతులు ఒక ఊబిలో కూరుకుని మునిగిపోతూ బయటకు రాలేక రక్షించమని చేతులెత్తి ప్రాధేయపడటం వారికంట పడింది. అప్పటికే ఆ ముసలి దంపతులు సగం వరకూ మునిగిపోయారు. వారు ఎలుగెత్తి 'మమ్మలను రక్షించేవారు లేరా? మేము పీకల వరకు మునిగి వున్నాము. ఇంకొంత సేపటిలో మమ్మల్నిద్దరినీ ఈ ఊబి లోపలికి లాక్కుంటుంది. ఈ ఊబి నుండి మమ్మల్ని రక్షించండ'ని ప్రాధేయపడుతూ కోటి దేవుళ్ళకు మ్రొక్కుతున్నారు.

యాత్రీకులు వారిలోవారు చర్చించుకుని ఆ వృద్ధ దంపతులను ఆ ఊబి నుండి బయటకు తీసి, రక్షించడానికి నిశ్చయించుకుని 'ఓ వృద్ధ దంపతులారా! అసలు ఈ ఊబిలో ఎలా చిక్కుకున్నారు?' అని అంటూ ఒక పొడుగాటి లావు మట్టి కట్టను వారి వద్దకు విసిరి, 'మీరిద్దరూ ఆ కట్టను ఒకవైపు గట్టిగా పట్టుకోండి. ఎట్టి పరిస్థితులలోనూ ఆ కట్టను వదలవద్దు. వదిలారా మీ ప్రాణాలకు హాని కలుగుతుంది. మేమందరమూ మరొక వైపు పట్టుకుని, మిమ్మల్ని బయటకు లాగి రక్షిస్తాము. అప్పుడు మీరు ఒడ్డుకు రావచ్చు' అన్నారు.

అప్పుడా వృద్ధ దంపతులు యాత్రీకులతో 'ఓ యాత్రీకులారా! మాదొక మనవి. అదేమిటంటే, మీరు ఏ పాపం చేయకుండా, భగవంతునికి సర్వ సమర్పణ చేసుకుని వుంటే, మమ్మల్ని బయటకు తీయడానికి ప్రయత్నించండి' అన్నారు. ఈ మాట వినేసరికి యాత్రీకుల మనస్సులలో అలజడి ప్రారంభమైనది. వాళ్ళల్లో వాళ్ళు మాట్లాడుకుని తమలో ఎవరూ అర్హులు కారని నిశ్చయించుకుని, సమాధానం చెప్పకుండా ఊరకుండిపోయారు. అంతలో ఒక వేశ్య శ్రీశైల మల్లికార్జున స్వామిని, శ్రీ భ్రమరాంబాదేవిని దర్శించుకుని తన గ్రామానికి వెడుతూ, ఆ దంపతుల ఆక్రందన విని వారి వద్దకు వచ్చింది. ఆ వేశ్య యాత్రీకులతో 'ఓ యాత్రీకులారా! వారంతగా ప్రాధేయపడుతూ వుంటే, మీరింతమంది వుండీ రక్షించకుండా ఆలా చూస్తూ వుండిపోయారెందుకు?' అని అడిగింది. ఆ ప్రశ్నకు జవాబు రాలేదు. అప్పుడా వేశ్య 'ఓ ఆది దంపతులారా!

మీరు అంగీకరిస్తే నేను మిమ్మల్ని ఈ ఊబి నుండి రక్షించి బయటకు తీసుకు వస్తాను' అన్నది. అప్పుడు వారు 'అమ్మా! మమ్మలను బయటకు తీసే ముందు మేము అడిగే ప్రశ్నకు జవాబు చెప్పాలి. దానికి సరియైన జవాబిస్తే, అప్పుడు నీవు మమ్మల్ని రక్షించడానికి ప్రయత్నించవచ్చు' అన్నారు. ఆమె అందుకు అంగీకరించింది.

ఆ దంపతులు 'నువ్వు ఏ పాపం చేయనిదానివైతే, భగవంతునికి సర్వసమర్పణ చేసుకుని వుంటే మమ్మల్ని రక్షించడానికి ప్రయత్నించు' అన్నారు. దానికి ఆమె 'ఓ దంపతులారా! నేను ఒక వేశ్యను. నా వద్దకు వచ్చే విటులకు ఆనందం కలుగజేసి సుఖింపజేయటమే నా ప్రధాన కర్తవ్యం. నేను కడు బీదరాలిని. నా చిన్నతనంలో తల్లిదండ్రులు గతించారు. అన్నదమ్ములు, అక్కచెల్లెల్లు, బంధువులు, స్నేహితులు ఎవరూ లేని అనాధను. నాకు రోజులు గడవటమే చాలా కష్టంగా వుండేది. వేరే గత్యంతరం లేక ఈ పడుపు వృత్తి అనే ఊబిలో దిగవలసి వచ్చింది. కానీ, నా మనస్సు మాత్రం సదా భగవంతుని పైనే వున్నది. సర్వేశ్వరుడు అయిన శ్రీ మల్లికార్జున స్వామికి ఏనాడో నా సర్వస్వాన్ని సమర్పించుకున్నాను. నా తను మనో ధనాలను ఎప్పుడో భగవంతునికి అర్పించాను. దేని మీద ఆశ, ధ్యాస లేవు ఒక్క భగవంతునిపై తప్ప. నాకు తెలిసి ఇంతవరకూ ఏ పాపం చేయలేదు. ఈ ప్రపంచంలో జన్మించినందుకు కర్మచేసి కడుపు నింపుకోవాలి కనుక ఇదే భగవంతుని ప్రసాదంగా భావించి, ఇక వేరే దారి లేక ఈ వృత్తి చేసుకుని నా ఈ చిన్ని పొట్టను పోషించుకుంటూ జీవితం సాగిస్తున్నాను. నా మనస్సు భగవంతునికి, శరీరం ఇతరులకు పంచాను. ఇన్ని రోజుల నుండి ఈ వేశ్యా వృత్తి చేస్తున్నా నా మనస్సును స్వామియందే అహర్నిశలూ వుంచాను కనుక నేను తప్పు చేశాననే భావన నాకు కలుగ లేదు. నా పనిలో నా స్వామి, నిద్రలో నా స్వామి, నడిస్తే నా స్వామి, తింటుంటే నా స్వామి .....ఇలా ఎటుచూసినా నా స్వామియే నాకు కనబడుతున్నారు. నాకితరమైనదేదీ కనబడుట లేదు. ఇంతకంటే ప్రతి జీవికి కావలసినదేమున్నది? ఓ స్వామీ! ఈ జన్మమే నా కడసారి జన్మముగా చేసి నీ సాయుజ్యమును పొందించమని వేడుకున్నాను. మీరు అనుమతిస్తే ఈ ఊబిలో నుండి బయటకు తీస్తాను' అన్నది.

- సశేషం

# శ్రీకృష్ణ పరమాత్మ చివరి సందేశం

సేకరణ - బొంబాయి కృష్ణారావు

ద్వాపర యుగం ఇంకా కొన్ని రోజులలో ముగిసిపోయి, కలియుగం రాబోతోందనగా ఒక రోజు..... శ్రీకృష్ణుడు బలరాముడితో 'అవతార పరిసమాప్తి జరిగిపోతుంది. యదుకుల నాశనం అయిపోతుంది. మీరు త్వరగా ద్వారక నగరాన్ని విడిచిపెట్టేయండి' అనడం ఉద్ధవుడు విన్నాడు. ఇతడు శ్రీకృష్ణునికి అత్యంత ముఖ్య సఖుడు మరియు పరమ ఆంతరంగిక విశిష్ట భక్తుడు.

ఉద్ధవుడు శ్రీకృష్ణుడి దగ్గరకు వెళ్ళి, 'కృష్ణా! మేము నీతో కలసి ఆడుకున్నాము, పాడుకున్నాము, అన్నం తిన్నాము, సంతోషంగా గడిపాము. ఇలాంటి కృష్ణావతారం ముగిసిపోతోందంటే విని నేను తట్టుకోలేక పోతున్నాను. నిన్ను విడిచి నేను వుండలేను. కాబట్టి నా మనస్సు శాంతించేటట్లు, నిరంతరం నీతోనే వుండేటట్లు నాకేదైనా ఉపదేశం చెయ్యి' అన్నాడు. అప్పుడు శ్రీకృష్ణుడు కొన్ని అద్భుతమైన విషయాలను ఉద్ధవుడితో ప్రస్తావన చేశాడు. ఇది మనందరం కూడా తెలుసుకుని జీవితంలో పాటించవలసిన శ్రీకృష్ణ పరమాత్మ చిట్ట చివరి సందేశం! దీని తరువాత ఇహ భగవానుడు లోకోపకారం కోసం ఏమీ మాట్లాడలేదు. ఇది లోకాన్ని ఉద్ధరించడానికి ఉద్ధవుడిని అడ్డుపెట్టి చెప్పాడు.

'ఉద్ధవా! నేటికి ఏడవ రాత్రి కలియుగ ప్రవేశం జరుగుతుంది. ఏడవరాత్రి లోపల ద్వారకా పట్టణమును సముద్రం ముంచెత్తుతుంది. ద్వారక సముద్ర గర్భంలోకి వెళ్ళిపోతుంది. ద్వారకలో వున్న వారందరూ మరణిస్తారు. తదనంతరం కలియుగం ప్రవేశిస్తుంది.

కలియుగం ప్రవేశించగానే మానవులలో రెండు లక్షణాలు బయలుదేరతాయి. 1. అపారమైన కోర్కెలు, 2. విపరీతమైన కోపం. ఎవరూ కూడా కలియుగంలో తన తప్పును తాను తెలుసుకునే ప్రయత్నం చేయరు. కోర్కెల చేత, అపారమైన కోపం చేత తమ ఆయుర్దాయాన్ని తగ్గించుకుంటారు. అపారమైన కోర్కెల చేత, విషయవాంఛలలో చిక్కుకుపోతారు. వ్యాధులు చుట్టుముట్టి వారి ఆయుర్దాయం

తగ్గిపోతుంది.

కలియుగంలో వుండే మనుష్యులకు రానురాను వేదం ప్రమాణం కాదు. కోట్ల జన్మల అదృష్టంచేత వేదం ప్రమాణమని అంగీకరించగల స్థితిలో పుట్టిన వాళ్ళు కూడా వేదమును వదిలిపెట్టేసి తమంత తాముగా పాషండ మతములను కౌగిలించుకుని అభ్యున్నతిని విడిచిపెట్టి వేరు మార్గములలోకి వెళ్ళిపోతారు.

ప్రజలు అల్పాయుర్దాయంతో జీవిస్తారు. పూజలు, ఉపవాసాలు తమ మనస్సును సంస్కరించుకోవడానికి, ఆచారమును తమంతట తాము పాటించడానికి వచ్చాయి. రానురాను కలియుగంలో ఏమౌతుందంటే ఆచారములను విడిచిపెట్టేయడానికే ప్రజలు ఇష్టపడతారు.

ఆచారం అక్కర్లేదనే పూజలు ఏమి వుంటాయో వాటియందు మక్కువ చూపిస్తారు. వాటి వలన ప్రమాదమును కొని తెచ్చుకుంటున్నామని తెలుసుకోరు. అంతఃశ్శుద్ధి వుండదు. చిత్తశుద్ధి ఏర్పడదు. ఇంద్రియాలకు వశులైపోతారు. రాజులే ప్రజల సొమ్మును దోచుకుంటారు. ప్రజలు రాజుల మీద తిరగబడతారు. ఎవడికీ పాండిత్యాన్ని బట్టి, యోగ్యతను బట్టి గౌరవం వుండదు.

కలియుగంలో ఏ విధంగా ఆర్జించాడు అన్నదానికన్నా, ఎంత ఆర్జించాడన్నది ప్రధానం అవుతుంది. ఎవడికి ఐశ్వర్యం వున్నదో వాడే పండితుడు. భగవంతుని పాదాలను గట్టిగా పట్టుకుని తరించిన మహాపురుషులు ఎందరో  వుంటారు. అటువంటి మహాపురుషులు తిరుగాడిన ఆశ్రమాలు ఎన్నో వుంటాయి. కలియుగంలో ప్రజలందరూ గుడి చుట్టూ తిరిగే వాళ్ళే కానీ, అటువంటి మహాత్ములు తిరుగాడిన ఆశ్రమ ప్రదేశాలను సందర్శించడానికి ఇష్ట పడరు. అటువంటి ఆశ్రమాలలో కాలు పెట్టాలి. అటువంటి మహాత్ములను సేవించాలి. కానీ, అక్కడకు వెళ్ళకుండా హీనమైన భక్తితో ఎవరిని పట్టుకుంటే తమ కోర్కెలు సులువుగా తీరగలవు అని ఆలోచన చేస్తారు. ఈశ్వరుని యందు భేదమును చూస్తారు.

కాబట్టి నీకు ఒక మాట చెబుతాను. ఈ వాక్యమును నీవు బాగా జ్ఞాపకం పెట్టుకో. ***ఇంద్రియముల చేత ఏది సుఖాన్నిస్తుందో అదంతా డొల్ల.***

*అది నీ మనుష్య జన్మను పాడుచేయడానికి వచ్చిందని గుర్తుపెట్టుకో. దీని నుండి నువ్వు దాటాలనుకున్నట్లయితే వెంటనే ఇక్కడి నుండి బదరికాశ్రమానికి వెళ్ళిపో. కలియుగంలో నామమును గట్టిగా పట్టుకోవడం నేర్చుకో. ఈశ్వర నామమును విడిచి పెట్టకు. ప్రయత్న పూర్వకంగా కొంతసేపు మౌనంగా వుండటానికి ప్రయత్నించు. మౌనము, ఇంద్రియ నిగ్రహము, జపము, తపస్సు, మంత్రము అనుష్ఠానము చేయడం, భగవన్మూర్తి ముందు కూర్చోవడం, ఈశ్వరుని సేవించడం మొదలగు పనులను ఎవరు పాటించడం మొదలుపెడతారో వారు మెట్లెక్కడం మొదలుపెడతారు. అందరూ వీటిని ప్రారంభించాలి. వీటిని చేస్తే క్రమంగా వారికి నేను ఇంద్రియములకు లొంగని స్థితిని ఇస్తాను. ఆశ్రమములన్నిటిలో నేను గృహస్థాశ్రమాన్నే వున్నాను.'* అన్నాడు శ్రీకృష్ణ పరమాత్మ.

### పెదనింద్రకాలను శాఖలో కార్యక్రమాలు

** ప్రతి గురువారము అన్నార్తులకు, సాధువులకు అన్నదానం జరుగును**

**ఫిబ్రవరి 2022-**

12 శని - భీష్మఏకాదశి - భక్తసహిత శ్రీ సద్గురు మంగళమూర్తి ప్రతిష్ఠా వార్షికోత్సవము, సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

16 బుధ - మాఘ పూర్ణిమ - సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

25 శుక్ర - శ్రీగురుదశమి - శ్రీసద్గురుపాదపూజ.

**మార్చి 2022**

1 మంగళ - మహాశివరాత్రి - శ్రీసద్గురుపాదపూజ

18 శుక్ర - ఫాల్గుణ పూర్ణిమ - శ్రీసద్గురుపాదపూజ

27 ఆది - శ్రీగురుదశమి - శ్రీసద్గురుపాదపూజ

# శ్రీ కాళీగార్డెన్స్ ఆశ్రమ కార్యక్రమాలు

**ఫిబ్రవరి 2022-**

1 మంగళ - అమావాస్య

5 శని - వసంత పంచమి - శ్రీ సరస్వతీ పూజ.

8 మంగళ - రథ సప్తమి

12 శని - భీష్మ ఏకాదశి - సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ

16 బుధ - మాఘ పూర్ణిమ - సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన

25 శుక్ర - శ్రీగురుదశమి - సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ

**మార్చి 2022**

1 మంగళ - మహాశివరాత్రి - తె.జా 3-30 ని॥ శ్రీగురుదేవులకు బృందావనంలో నమకచమక సహిత రుద్రాభిషేకము, ఉ. 5-30ని॥లకు శ్రీసద్గురుపాదపూజ, ఉ. 8గం.లకు శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో సామూహిక ఏకాదశరుద్రాభిషేకాలు, మ. 12గం. సహస్రఘటాభిషేకం, లక్షబిల్వార్చన, భక్తసమారాధన. రాత్రి 7గం. శ్రీఉమారామలింగేశ్వర స్వామివారి సామూహిక లీలాకళ్యాణమహోత్సవం, అనంతరం నగరోత్సవం.

2 బుధ - అమావాస్య

5 శని - ఫాల్గుణ శుద్ధ తదియ - శ్రీలలితానంద సరస్వతీస్వామిని వారి ఆరాధన, సత్సంగం.

18 శుక్ర - ఫాల్గుణ పూర్ణిమ - హెూలీ - శ్రీసద్గురుపాదపూజ

27 ఆది - శ్రీగురుదశమి - సత్సంగం, శ్రీ సద్గురుపాదపూజ

30 బుధ - మాస శివరాత్రి


వేణువు
మధువ
ఈ కృష్ణుడు
నన్నయినా రోజులో
కొంత సమయం
విడిచి ఉంటాడు
కానీ, ఆ వేణువును
మాత్రం ఎప్పుడూ
విడిచిపెట్టడు.
1


ఇంతకీ ఆ
వేణువులో ఉన్న
విశేషం ఏమిటో
కనిపెట్టాలి.
2


అదిగో మురళి! కృష్ణుడి
చేతిలోనుంచి
జారిపడినట్లుంది.
ఎన్నాళ్లకు ఒంటరిగా
దొరికింది!


ప్రియ మురళీ!
ఎంతటి భాగ్యం నీది!
ఆ ప్రభువు నిన్ను
నిద్రలో కూడా విడిచి
ఉండడు కదా!



ఇది నిజంగా గర్వించదగిన విషయం. ఏమంటావు?
5




నాలో అంతటి విశేషం ఏమీ లేదు రాధా! నన్ను నమ్ము. ఇది కేవలం ఆ ప్రభువు కృపయే. నేను ఉత్త ఖాళీ చిల్లుల గొట్టాన్నని నీకు తెలుసు కదా!
6


నాలో ఉండే సమస్తమూ ఖాళీ చేసుకొని నేను నిర్మల హృదయను అయ్యాను. ఇక నా హృదయంలో రాగద్వేషాలవంటి ఎటువంటి ద్వంద్వ భావనలకు చోటు లేదు.
7


అలాగే ఆ ప్రభువు అధరాలనుండి నా ద్వారా ప్రవహించే గాన మాధుర్యాన్ని కూడా నేను ఏమాత్రం దాచుకోకుండా లోకానికి పంచిపెడుతున్నాను. ఆ త్యాగానికి ప్రతిఫలం కూడా నేను ఆశించట్లేదు. ఈ నిర్మల హృదయం, త్యాగనిరతియే మనలను ఆ ప్రభువుకి దగ్గర చేసే గుణాలు.
8

## దుప్పి నేర్పిన పాఠం

- జగన్నాథ ప్రసాద్

సద్గురువుపై పరిపూర్ణమైన విశ్వాసం వున్నవానికి, వారి ప్రతిమాట పైన విశ్వాసం తప్పక వుంటుంది. బోధ అనేది గురువు ద్వారా ప్రత్యక్షంగా మాత్రమే కాకుండా, వారి సంకల్పంతో అనేక విధాలుగా శిష్యుడికి అందుతుంది. అది గ్రహించుకోగలిగే శక్తి శిష్యుడికి వుండాలి.

ఆశ్రమంలో గురుపూజ సందర్భంలో భక్తులందరికీ శ్రీబాబు రక్ష పెట్టేవారు. కొన్ని సందర్భాలలో వారు కొంతమందికి మాత్రమే రక్ష పెట్టేవారు. మిగిలిన వారికి శ్రీబాబు ఆజ్ఞతో వేరే భక్తులు రక్ష పెట్టేవారు. అందుచేత కొందరు భక్తులు 'బాబూజీకి నేనంటే ఇష్టం లేదు. అందుకే నాకు రక్ష పెట్టలేదు' అనేటటువంటి భావనలతో, బాధతో వుండేవారు. అది గ్రహించిన సర్వజ్ఞులైన శ్రీబాబు 'నన్ను, నా మాటను వేరుగా చూస్తున్నారా? మీకు రక్ష పెట్టమని నేనే వారిని ఆదేశించాను. వారు నా మాటను శిరసావహించారు. కనుక గురుదేవులే రక్ష పెట్టారని భావించాలి' అని చెప్పి భక్తుల మనస్సులోని చెడు ఆలోచనలను తొలగించేవారు.

'ఈ సృష్టి అంతా భగవన్మయం. సకల చరాచర వస్తుజాలమంతా భగవంతుడు నిండివున్నాడు. అలా భగవత్ శక్తి నిగూఢంగా నిక్షిప్తమైవుంది' అని శ్రీ రామకృష్ణ పరమహంస చెప్పేవారు. వారి శిష్యుడు ఒకసారి రహదారిపై నడుస్తున్నాడు. అతనికి ఒక ఊరేగింపు ఎదురైంది. ముందుగా ఒక మదపుటేనుగు వస్తోంది. 'తప్పుకోండి, తప్పుకోండి' అంటూ ఏనుగుపై వున్న మావటివాడు గట్టిగా అరుస్తున్నాడు. అందరూ తప్పుకుంటున్నారు కానీ, ఈ శిష్యుడు 'నాలో భగవంతుడు వున్నాడు, ఆ ఏనుగులోనూ వున్నాడు. కనుక అది నన్ను ఏమీ చేయదు' అని తలచి, ప్రక్కకు తప్పుకోకుండా దానికి ఎదురుగా నిలబడ్డాడు. దగ్గరగా వచ్చిన ఏనుగు అడ్డుగా వున్న ఆ శిష్యుణ్ణి తన తొండంతో పట్టుకుని విసిరింది. దెబ్బలు తగిలిన శిష్యుడు కుంటుకుంటూ గురువుగారి దగ్గరకు వెళ్ళి, 'గురుదేవా! మీరు చెప్పినట్లుగా నాలోనూ భగవంతుడు వున్నాడు, ఆ ఏనుగులోనూ భగవంతుడు వున్నాడు కదా. మరి ఆ ఏనుగు నాకు ఎందుకు హాని చేసింది?' అని అడిగాడు. 'నీలోనూ, ఆ ఏనుగులోనూ కూడా భగవంతుడున్నాడనే విషయం నీకు తెలుసుకానీ, ఆ ఏనుగుకు తెలియదుకదా నాయనా! అయినా, 'తప్పుకోండి' అని హెచ్చరిక చేస్తున్న మావటి వాడిలోనూ భగవంతుడు వున్నాడు కదా. అది నీవు ఎందుకు గ్రహించ లేదు? అతని హెచ్చరికను మన్నించకపోవడం తప్పే కదా' అని శ్రీరామ కృష్ణులు బోధించారు. అప్పుడు ఆ శిష్యుడు 'తప్పు అయిపోయింది

మన్నించండ' ని చెంపలు వాయించుకున్నాడు.

మన ఆశ్రమంలో జరిగిన అటువంటిదే ఈ సంఘటన. అది సుమారుగా 1975వ సం॥లో జరిగింది. ఒకరోజు ఉదయం శ్రీ భోగరాజు నరసింహమూర్తిగారి కుమారుడు కోదండరామయ్య, శ్రీ కొండాసీతారామ రాజుగారి చిన్న కుమారుడు ఉమా మహేశ్వరరాజు (చిన్న), రెడ్డి కాళీప్రసాద్ (పోతునూరు), గుడివాడ రాజా నలుగురు మిత్రులు కలసి, రామాలయం వెనుక వున్న ఇసుక గుట్టమీద కూర్చుని ఆటలాడుతూ, కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు. ఆ సమయంలో అమ్మగది లోనుండి హారతికి అమ్మగది గంట కొట్టారు. అది విని 'ఒరేయ్! హారతి వస్తున్నట్లున్నది వెళ్దాం పదండిరా!' అన్నాడు ఒక మిత్రుడు. 'రోజూ వచ్చే హారతే కదరా! ఒక్కరోజు వెళ్ళక పోయినా ఫరవాలేదులే' అన్నాడు కోదండం బద్ధకంగా. ఏ ఒక్కడూ కదలలేదు ఆ ఇసుక గుట్టమీద నుండి.

బాబూజీతో సన్నిహితంగా వుండి, ఆయన ప్రేమను ఆశీస్సులను పొందిన రాము అనే పేరు గల దుప్పి అప్పుడు అక్కడకు వచ్చింది. ఆ నలుగురు కుర్రాళ్ళను చూసి తన కొమ్ములతో పొడవబోయింది. గుట్ట మీద నుండి నలుగురు మిత్రులూ ఒక్క వుదుటున లేచి పరుగు లంఘించారు! వారి వెనకే దుప్పి! వారెటువైపు వెళ్ళినా వెనకాలే దుప్పి మిమ్మల్ని పొడుస్తాను అన్నట్లుగా తయారు. 'ఇదెక్కడ దొరికిందిరా బాబూ!' అనుకున్నారు నలుగురు మిత్రులూ. వారు తిరిగి తిరిగి చివరకి బాబూ విజ్ఞానమందిర్ (అమ్మగది) దగ్గరకు చేరారు. అప్పటికి హారతి బయటకు వచ్చింది. ఎదురుగా వున్న హారతిని నలుగురు మిత్రులూ తమ కళ్ళకు అద్దుకున్నారు. 'నాకు అప్పగించిన పని అయిపోయింది' అన్నట్లుగా ఆ దుప్పి (రాము) వెనుకకు తిరిగింది. ఆ దుప్పికి ఆ పని ఎవరు అప్పగించారు?

దుప్పి వెళ్ళిపోవడం చూసి 'హమ్మయ్య!' అనుకున్నారు మిత్రులు. 'మేము హారతిని నిర్లక్ష్యం చేసినందుకు, వచ్చి హారతిని అద్దుకునేంతవరకూ మమ్మల్ని వదలలేదు కదా తల్లీ! మమ్మల్ని క్షమించు రామూ. తప్పు అయిపోయింది. బాబూ! మమ్మల్ని క్షమించండి!' అని ఆ నలుగురూ కూడా తమ మనస్సులో ప్రార్థించారు. హారతిని నిర్లక్ష్యం చేసిన వీరు తప్పనిసరిగా హారతిని తీసుకోవాలి, వారి తప్పును వారు గ్రహించాలి' అనే సంకల్పాన్ని రాముకు కలుగజేసిన సద్గురుదేవుల చర్య కడు విచిత్రం కదా! శ్రీగురుదేవుల ఆలోచనను, ఆజ్ఞను దుప్పి ఆచరణలో పెట్టి, మిత్రులకు గుణపాఠం నేర్పింది.

# కైవల్యోపనిషత్

(గత సంచిక తరువాయి) - రేఖ

ఈ నేను (అహం) అనే సత్యతత్వం నిత్యమైనది, పురాతనమైనది. ఏనాడూ అధునాతమైనది కాదు. దాని నెవరూ కొత్తగా కనిపెట్టలేదు. ఇది, ఈ తత్వం సనాతనమైనది అనే గుర్తింపుకు వెళ్ళగా, వెళ్ళగా మనకి నిజమైన తృప్తినిస్తోందా? లేక దుఃఖాన్నిస్తోందా? అని మాతాజీ ప్రశ్నించి, మరల వారే సమాధానం చెబుతూ నిజమైన తృప్తినిస్తోంది అన్నారు. విషయ ప్రపంచంలో ఈ తృప్తి లేదు. తనకు సంతోషంగానో, అనుకూలంగానో వున్నంతవరకు ఒక వ్యక్తిని ప్రేమిస్తాడు. తనకి ఇంత పేరు ప్రతిష్ఠలు వున్నాయని విర్రవీగుతాడు. తద్వారా మమకారం, అహంకారం అనే గుణాలకి లొంగిపోతాడు. తనకున్న ధనాన్ని ఎవరూ ఎత్తుకుపోకుండా జాగ్రత్తగా దాస్తాడు. లోభమనే గుణాన్ని ఇంకా ఇంకా పెంచుకుంటూపోతాడు.

మనకున్న ధనాన్ని, జీవితాన్ని ధర్మానికి, త్యాగానికి వుపయోగించుకోకుండా, తానేదో చాలా గొప్పవాడని అనిపించుకుంటే తృప్తి ఏది? లాభమేమిటి? అలాగే ఈ ఆత్మ విద్య నాది, వున్నది అని గుర్తించిన తరువాత దాన్ని వదలిపెట్టేస్తామా. దాన్ని ఎలా వుపయోగించుకోవాలో తెలియాలి. ఆత్మ విద్య మారనిది. ఆ ఆత్మయే 'తాను' అని తెలుసుకున్నవాడు, అదే ఈ ప్రపంచంలో వున్న ప్రతిదానికీ ఆధారమని, అదే ప్రపంచాన్ని ప్రకాశింపజేస్తోంది అని గుర్తిస్తాడు. మన సాధనలో మనం ఈ ఉపాధి వుండగానే ఆత్మచైతన్యానుభూతిని తెలిసికోవాలి. ప్రతి క్షణం మన అనుభవాలను, బాహ్య విషయాలను, మనోవృత్తులను, బుద్ధిలోని ఆలోచనలను తెలుసుకుంటూనే వున్నాము. నిరంతరం తెలుసుకోవడమే ఈ జీవ స్వరూపం. మన జీవితంలోని అన్ని అవస్థలలోనూ ఈ జీవభావం అంతర్లీనంగా వుంది ఇంద్రియాది వుపకరణాలు విషయాదుల నుండి మనస్సుని అంతర్ముఖం చేస్తే శుద్ధ జ్ఞానం ఒక్కటే మిగులుతుంది. ఈ జ్ఞానం, అనుభవం మనకు సదా వున్నదే. ఇది కొత్తది కాదు.

నేను పురుషుడను. ఇక్కడ పురుషుడు అంటే రూప, నామ, క్రియలకు సంబంధించిన వాడు కాదు. స్త్రీలూ కాదు. స్థూల, సూక్ష్మ రూపంలో జడమై వున్న ప్రకృతిని ప్రాణవంతంగా, సచేతనంగా చేసే ఆ చైతన్యాన్ని 'పురుషుడు' అంటారు. ఆ చైతన్య మహిమచేత ప్రకాశంలో సచేతనమై ఈ ప్రకృతి ప్రవర్తిస్తుంది. అదే 'నేను'. ఎవరైతే అహం గ్రహోపాసన చేస్తున్నామో అంటే 'తత్వమేవ', 'త్వమేవతత్', 'త్వమేవాహం' అన్న ఉపాసనలో వున్నామో, అదే అహంగ్రహోపాసన. పురాణ పురుషుడు నేనే అని గ్రహిస్తాడు. ప్రకృతిగతమైన హృదయం గల వారు స్త్రీలు. ఇక్కడ లింగ భేదం లేదు. సత్వరజస్తమో గుణములతో వున్నవారు అందరూ స్త్రీలే. మనము అహంగ్రహోపాసన చేస్తున్నాము భగవంతుడు - అకళంకము, అవ్యక్తము, అక్షరము. భగవంతుడు అద్వయము.

'నేను' ఈశ్వరుడను. ఈశ అంటే అధికారి. పాలకుడు. సర్వమును నడిపించే సంచాలకుడు. శరీర అవయవాలన్నిటికీ అధికారి భగవంతుడు రథికుడు. దానిని నడిపించేవాడు వాడు. గీత 5వ అధ్యాయంలో చెప్పినట్లుగా కర్తృత్వాదులను కలుగజేస్తోంది.

**న కర్తృత్వం న కర్మాణి, లోకస్య సృజతి ప్రభుః।**
**న కర్మఫల సంయోగం, స్వభావస్తు ప్రవర్తతే ॥** (భ.గీ 5/14)

ఈశావాస్యోపనిషత్ కూడా '**ఈశావాస్యమిదం సర్వం యత్ కించ జగత్యాం జగత్**' అని ఏ కించిత్తు ఈశ్వరమయం కానిదిలేదు. ఆ సర్వ వ్యాపకంగా వున్న ప్రభువే **ఈశః** (ఈశ్వరుడు). అది నేను. **అహం హిర్మణయః** - నేను ప్రకాశ స్వరూపుడను, మంగళ రూపుడను. శుద్ధ చైతన్య స్వరూపుడను, ఆత్మ చైతన్యము మనని ప్రకాశింపజేసే 'ప్రకాశం'. ఆ ప్రకాశంలోనే మనం వున్నాము.

- సశేషం

# రహస్యం

- పాలూరి కాళీప్రసాద్

మన భారతీయ ఆధ్యాత్మిక గ్రంథాలన్నీ వాటిలో చెప్పబడిన విషయం చాలా రహస్యమని చెబుతూ వుంటాయి. భగవద్గీతలో కూడా స్వామి **ఇతి గుహ్యతమం శాస్త్రం** అని, **రహస్యం హ్యేతదుత్తమమ్** అని ఇలా చాలా చోట్ల చెప్పారు. అలాగే త్రిపురా రహస్యం, లలితా సహస్రనామ రహస్య స్తోత్రం ఇలా అన్నీ రహస్యమనే చెప్పబడ్డాయి. అయితే ఇలా రహస్యమని చెప్పడం, ఏదో ఇవన్నీ పండితుల కోసమేననీ, సామాన్య ప్రజానీకానికి అందుబాటులో వుండకుండా చేయడానికి కాదు. ఈ గ్రంథాలలో చర్చించిన విషయం చాలా లోతయినది. అందులో ప్రవేశం లేనివారు, సరియైన మానసిక పరిపక్వత చెందనివారు దానిని తప్పుగా అర్థం చేసుకునే అవకాశం వున్నది.

తామసికమైన బుద్ధి అన్నింటికీ విపరీతార్థాలు తీసి అధర్మాన్నే ధర్మంగా అర్థం చేసుకుంటుందని గీతాచార్యుడు వివరించాడు. అంతెందుకు, మన పురాణాలలోని ప్రముఖ రాక్షసులందరూ ధర్మ శాస్త్రాలను కూలంకషంగా అభ్యసించినవారే. కానీ, అందులోని ధర్మ సూత్రాలనే తమ అధర్మ ప్రవర్తనకు అనుకూలంగా నిర్వచించుకుని తమ తప్పులను సమర్థించుకోవడం మనం రావణుని విషయంలో, దుర్యోధనుని విషయంలో కూడా చూస్తాం. అందుకే నిర్మలాంతఃకరణ లేనివారికి ఈ ఆధ్యాత్మిక తత్వాన్ని బోధించకూడదు అని పెద్దలు దానిని రహస్యంగా నిర్వచించారు.

సంసార బంధాలలో చిక్కుకుని బయటపడలేక అలమటించే శిష్యుని చేరదీసిన గురువులు 'నువ్వు ఈ కనిపించే దేహానివి కాదురా! సర్వ జీవకోటిలో కూటస్థ చైతన్య పరబ్రహ్మగా ప్రకాశించేది నువ్వేరా!' అని చెబితే ఆ శిష్యుడు సాత్విక ప్రధానుడయితే శోకమోహాలను జయించి తన నిజస్థితిని అనుభవపూర్వకంగా గుర్తించే ప్రయత్నం చేస్తాడు. అదే రాక్షసులవంటి రాజసిక, తామసిక గుణప్రధానుడయితే నేనే ఈ లోకాలన్నింటికీ ప్రభువునని విఱ్ఱవీగుతాడు.

నా చిన్నప్పుడు ఎప్పుడైనా గుంటూరు రైలులో వెడితే, సరిగ్గా

గుంటూరు స్టేషన్ వచ్చేముందు మూడు వంతెనలు వుండేవి. ఆ వంతెనల పై నుండి రైలు వెడుతుంటే, క్రింద రోడ్డుమీద వెళ్ళే సైకిళ్ళు, రిక్షాలు లాంటి వాహనాలన్నీ ఆ వంతెనకు అల్లంత దూరంలో ఆగిపోయి రైలు వెళ్ళేదాకా ఎదురు చూస్తూ వుండేవి. చిన్న వయస్సులో వున్న నేను 'ఆహా! ఈ చిన్న చిన్న వాహనాలన్నింటికీ తమకన్నా పెద్దవాహనమైన రైలు అంటే ఎంత గౌరవమో కదా! శ్రీ గురుదేవులు పూజకో, సత్సంగానికో వస్తూ వుంటే మనందరం గౌరవ సూచకంగా దారికిరువైపులా దూరంగా నిలబడినట్లు రైలు వస్తూవుంటే ఈ వాహనాలన్నీ దూరంగా నిలబడుతున్నాయి' అనుకునేవాడిని. అయితే అసలు విషయం తరువాత తెలిసింది. ఆ వంతెనలకు క్రింద శ్లాబ్ లేదు. అందుకని ఆ రైలులో వెళ్ళేవారు వదిలే మలమూత్రాలన్నీ తమ నెత్తిన ఎక్కడ పడతాయో అని ఆ వాహనదారులందరూ దూరంగా నిలబడేవారు. అలాగే హిరణ్యకశిపుని లాంటి రాక్షసునితో పెట్టుకుంటే తమ నెత్తిమీదకి ఏ పెంట తెచ్చిపెడతాడో అని, దుష్టునికి దండం పెట్టయినా దూరంగా వుండాలని ప్రజలందరూ తనకి నమస్కరించి దూరం జరుగుతుంటే, ఆ హిరణ్యకశిపుడు 'ఆహా! నేనే వీరందరికీ దేవుడిని కదా! అహం బ్రహ్మాస్మి!' అనుకోవడం మొదలు పెట్టాడు.

ఇక ఆధ్యాత్మిక దృష్టి లేనివారితో ఆ విషయాలు చర్చించడం వలన ఇంకొక నష్టం కూడా వుంది. ఆంధ్రప్రభలో పనిచేసిన శ్రీ చిరంజీవి గారు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో పనిచేసిన శ్రీ సంపత్‌గారు ఒకసారి ఏదో సమావేశంలో ప్రముఖ నాస్తికుడైన డా॥సమరం గారిని కలవడం జరిగింది. అప్పుడు వారి మధ్య దేవుని ఉనికిపై కొంత వాదం జరిగింది. ఆ తరువాత వారిద్దరూ ఆశ్రమానికి వచ్చి శ్రీ గురుదేవులను దర్శించుకున్నప్పుడు స్వామి 'ఏమిటి మొన్న ఏదో చర్చ జరిగినట్లున్నది?' అని ప్రశ్నించారు. అప్పుడు వారిద్దరూ 'అవును బాబూ! దేవుడు వున్నాడని మేమూ, లేడని డా॥సమరం గారూ చాలాసేపు వాదించుకున్నాము' అన్నారు. అందుకు శ్రీ గురుదేవులు 'ఇటువంటి అనవసరపు వాదనలు ఇంకెప్పుడూ పెట్టుకోకండి. మీరింకా సాధన దశలో వున్నారు కదా! ఇటువంటి స్థితిలో ఒక్క విషపు చుక్క కడివెడు పాలను నాశనం చేసినట్లు అటువంటివారి మాటలలోని ఒక్క విషబీజం మీ మనస్సులో

నాటుకుందంటే మీ సాధన అంతా వృథా అయిపోతుంది' అని హెచ్చరించారు.

ఇంకొందరు అనేక గ్రంథాలు చదివి వాచాజ్ఞానంతో ఏవేవో మాట్లాడుతూ వుంటారు. ఒకసారి ఇలాంటి ఒక వ్యక్తి శ్రీ గురుదేవుల దర్శనార్థం వచ్చాడు. శ్రీగురుదేవులు మర్యాదపూర్వకంగా 'అయ్యా! తమ పేరు....?' అనగానే, అతగాడు 'అహం బ్రహ్మాస్మి!' అన్నాడు. శ్రీగురుదేవులు 'ఓహో! మీరు బ్రహ్మమని మీ నిజతత్వం తెలుసుకున్నారన్నమాట. సంతోషం. మరి మీరు బ్రహ్మమైతే వీళ్ళంతా ఎవరు?' అని ప్రశ్నించారు. అతడు నీళ్ళు నమిలాడు. శ్రీ గురుదేవులు వివరిస్తూ 'నేను బ్రహ్మను అని తెలుసుకున్నవాడి ప్రవర్తన ఇలా వుండదు. బ్రహ్మమంటే అది కేవలం ఒక వ్యక్తికో, ప్రదేశానికో, కాలానికో పరిమితమైనది కాదు. అది దేశకాలాలకు, రూపనామాలకు అతీతమై సర్వేసర్వత్రా నిండి నిబిడీకృతమైన చైతన్యం. అదే తానని తెలుసుకున్నవాడు సర్వత్రా తననే దర్శిస్తాడు. అటువంటివానికి తాను వేరు, ఎదుటి వ్యక్తి వేరు అనే భావనే వుండదు. అహం బ్రహ్మాస్మి అనేది అనుభవించేదే కానీ, నోటితో చెప్పే వాక్యం కాదు. ఏ వేదాంతమైతే **అహం బ్రహ్మాస్మి** అని బోధిస్తోందో అదే వేదాంతం **సర్వం ఖల్విదం బ్రహ్మ** అని, **ఏకమేవాఽ ద్వితీయం బ్రహ్మ, నేహనానాస్తి కిఞ్చన** అని కూడా చెబుతోంది' అని బోధించి అతని అహాన్ని త్రుంచివేశారు.

ఆధ్యాత్మిక విషయాలను తోటిసాధకులతో కొంతవరకూ చర్చించ వచ్చు కానీ, మనకు తెలిసిన మిడిమిడి జ్ఞానంతో కనిపించిన ప్రతివారినీ భక్తులుగా, సాధకులుగా మార్చివేద్దామనుకోవడం అజ్ఞానమే. అలాగే లోకంలో కొందరు మూర్ఖులు కూడా వుంటారు.

**వ్యాళం బాలమృణాల తంతుభిరసౌ రోద్ధుం సముజ్జృంభతే**
**భేత్తుం వజ్రమణిం శిరీషకుసుమ ప్రాంతేన సన్నహ్యతే**
**మాధుర్యం మధుబిందునా రచయితుం క్షారాంబుధే రీహతే**
**మూర్ఖాన్యః ప్రతినేతు మిచ్ఛతి బలాత్సూక్తైః సుధాస్యందిభిః ॥**

ఏనుగును లేత తామర తూడులోని దారాలతో బంధించాలనుకోవడం ఎంత అవివేకమో, మరొక వజ్రంతోనే కోయబడే వజ్రాన్ని కోమలమైన దిరిసెనపూవు రేకుతో కోయాలనుకోవడం ఎంత అవివేకమో, ఉప్పునీటి

సముద్రాన్ని ఒక తేనె చుక్కతో తియ్యగా మార్చివేయాలనుకోవడం ఎంత అవివేకమో మూర్ఖుణ్ణి అమృతబిందువుల వంటి సూక్తులతో మార్చాలనుకోవడం అంతటి అవివేకమని భర్తృహరి సుభాషితం చెబుతోంది. అయితే ఎంతటి మూర్ఖుల చిత్తాన్నయినా హరించి, క్షణంలో పరమ భక్తులుగా మార్చివేయగల సామర్థ్యం ఒక్క సమర్థ సద్గురుదేవులకే వుంటుంది.

లౌకిక విద్యలోనే ఎన్నో శాఖలు, మరెన్నో స్థాయిలు వుంటాయి కదా! మరి ఈ విద్య నేర్చుకోవడానికే మనకు ఉపాధ్యాయులు అవసరం. మళ్ళీ ఆ ఉపాధ్యాయులు ఎవరెవరి స్థాయిని బట్టి వారికి విద్య బోధిస్తారు. అంతేకానీ, నేనే పుస్తకం చదివి అంతా నేర్చేసుకుంటాను అంటే, అలా నేర్చుకున్న విద్యకు సమాజంలో ఎంతవరకూ విలువ వుంటుందో మనకు తెలిసిందే. మరి ఆధ్యాత్మిక విద్యను కేవలం గ్రంథాలు చదివి అర్థం చేసుకుందామనో, తోటి సాధకులతో చర్చించి అవగాహనకు వద్దామనో అనుకోవడం అవివేకమే అవుతుంది. అందుకే నిగూఢమైన, అతిరహస్యమైన ఆధ్యాత్మిక విద్యను గురువుల నుండి మాత్రమే పొందగలం!

## సమర్థ సద్గురు మాస పత్రిక సభ్యులకు విజ్ఞప్తి

ఈ క్రింద తెలిపిన సభ్యుల మాస పత్రిక చందా ఫిబ్రవరి, మార్చి 2022 మాసాలలో ముగుస్తుంది. పత్రిక నిలిపివేసే ముందుగా మీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకొనండి.

***ఫిబ్రవరి 2022 :*** AS 5708, 7063, 7235, 7236, 7367, 7447, 8618-8631, 8634-8640, 8645-8654, 8657-8661, 8664, 8665, LM - 4315-4320, 4322, 4334T •

***మార్చి 2022 :*** AS 6053, 7453, 7462, 7685, 7687, 8666, 8668 - 8674, 8677, 8678, 8680, 8681, 8685 - 8691, 8693. LM - 4323, 4326, 4327.

# శ్రీ నిత్యానంద సరస్వతిస్వామి

సేకరణ - మురళీ

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, మీరట్ పట్టణానికి సమీపములోని పరీక్షిత్ గఢ్ గ్రామములో ఉన్నత సంస్కారము గల ధార్మిక బ్రాహ్మణ కుటుంబములో 1866వ సంవత్సరంలో జ్యేష్ట బహుళ పాడ్యమి రోజున రామప్రసాద్ జన్మించారు. అతని తండ్రి రామకృష్ణపంత్. బాల్యములోనే తలిదండ్రులు మరణించినందున తాతగారి వద్ద పెరిగి పెద్దవారయ్యారు. బాల్యము నుండి ప్రాపంచిక విషయముల యందు విరక్తితో, దానిని విడవాలని తీవ్రమైన కోరికతో ఉండేవారు. కాశీలో శాస్త్రాధ్యయనము పూర్తిచేసుకుని, గృహమువీడి పాదయాత్రలో పుష్కర్, డాకోర్, పూరీ జగన్నాథము మొదలైన పుణ్యక్షేత్రములు దర్శించారు. తన 23వ ఏట గుజరాత్ రాజకోట సమీపములో బాణగంగా నదీతీరము త్రంబాలో నివాసము ఏర్పరుచుకొన్నారు.

రామప్రసాద్ సౌరాష్ట్రలోని పుణ్యక్షేత్రాలు అన్నీ దర్శించారు. వీరి మనస్సు సగుణోపాసనయందే నిమగ్నమై ఉండేది. త్రంబాలోని మహాత్ములగు శ్రీ జగన్నాథస్వామి వారిని ఆశ్రయించగా వారు నిర్గుణోపాసనను బోధించి, భావనగరులోని దండి సన్యాసి దగ్గర దీక్ష తీసుకోవలసినదిగా చెప్పారు. మరియొకరిని గురువుగా స్వీకరించటం రామప్రసాదుకు యిష్టం లేదు. అయినా గురువాజ్ఞ కనుక భావనగరుకు బయలుదేరారు. దారి మధ్యమున సిహోర అను గ్రామములో శ్రీ కపిలానందస్వామి వారి దర్శనం లభించగా వారు దీక్షనిచ్చి 'నిత్యానంద సరస్వతి ' అనే నామం యిచ్చారు.

శ్రీ నిత్యానంద సరస్వతీ స్వామి వారు పూర్ణ త్యాగి. ఒక్కొక్కప్పుడు నిరాహారిగాను, ఒక్కొక్కసారి ఆకులు, అలములతోను కాలక్షేపం చేసేవారు. ఏకాంతముగా ఉండుటకు ఎక్కువ ఇష్టపడేవారు. లాఠీ పట్టణము దగ్గరలోని ఆంసోదర్ గ్రామములో కొంతకాలము ఉండి భగవద్గీత, ఉపనిషత్తులు, పంచదశి, యోగవాశిష్టము మొదలగు శాస్త్ర విషయాలను అక్కడి ప్రజానీకానికి విశదపరిచేవారు. ఆ సన్నివేశములలో లీనమై కన్నీరు కారుస్తూ, నిశ్చేష్టులై, మూగవారైపోయేంత భావావేశము పొందేవారు. వారికి గురుత్వము వహించి శిష్యులను చేర్చుకోవటము

ఇష్టము వుండేదికాదు. అయినను వేలాది భక్తులు వారిని గురువుగా భావించి పూజించేవారు.

శ్రీ నిత్యానంద స్వామి 1912 వ సం. లో మొదటగా శ్రీ ప్రకాశానంద స్వామివారిని రాజకోటలో కలిశారు. అప్పటినుంచి వారిద్దరికీ ఆత్మీయభావము కలిగెను. తరువాత వారిద్దరూ అనేకమార్లు కలవటం జరిగింది. వారిద్దరి మధ్య జరిగే తత్వవిచారణ, వైరాగ్యము, మోక్షము మొదలగు ఆధ్యాత్మిక విషయములపై చర్చ జరుగుతుండేది. ఆ సమయములో అచ్చట ఉన్న భక్తులకు వారి చర్చ ఎంతో ఆనంద దాయకముగాను, విజ్ఞానవంతముగాను ఉండేది. వీరిద్దరి మధ్య జరిగిన చర్చలే 'వార్తాలాపము' పుస్తకముగా వెలువడినది. శ్రీ స్వామివారి బోధలలో కొన్ని ................................

"వైరాగ్యము జ్ఞానికి, అజ్ఞానికి కూడా కలుగును. అజ్ఞాని వైరాగ్యము కొంతకాలమునకు నశించును. ఎందువలనంటే అజ్ఞానిది తాత్కాలిక దోష దృష్టి వలన కలిగిన వైరాగ్యము, ఆ దోషములు నశించుట తోడనే తిరిగి విషయములందు అనురక్తి కలుగును. వైరాగ్యము పొందిన జ్ఞాని సమాధిస్థితిని పొంది బ్రహ్మానందమును అనుభవించును. అట్టివారు తిరిగి విషయ సుఖములవైపు మరలరు.

అజ్ఞానులు బాహ్య కామములను అనగా విషయ సుఖములను పొందాలని ప్రయత్నిస్తారు. ఆ విధముగా అంతటా వ్యాపించియున్న మృత్యుపాశములో చిక్కుకుంటారు. జ్ఞానులు అలాకాకుండా అమృతస్వరూపమైన బ్రహ్మానందమును తెలిసికొని, అశాశ్వతములైన తుచ్ఛ పదార్థములను కోరరు. జ్ఞాని ఎదుట మాయ సిగ్గుపడును. మాయ వ్యభిచారిణి వంటిది. వ్యభిచారిణి జారుని ఎదుట నిలబడగలదు గాని సాధువు ఎదుట నిలబడలేదు. అదేవిధముగా మాయ తత్త్వవేత్త చెంతకూడా నిలబడలేదు. విషయములయందు దోషములను చూచు వైరాగ్యవంతుడగు జిజ్ఞాసువు ఎదుటనే మాయ నిలబడలేదు, ఇక జ్ఞాని ఎదుట ఎట్లు నిలబడగలదు?

- సశేషం

(గత సంచిక తరువాయి)

# నిరీక్షణ

తమిళ మూలం - శ్రీ ఆర్. సంపత్

తెలుగు అనువాదం - శశికళా దివాకర్

**విశ్వామిత్రుని నామము**

ప్రసిద్ధిచెందినది, ప్రముఖమైనది అయిన గాయత్రీ మహామంత్రమును మానవాళికి అందజేసిన 'విశ్వామిత్రుడు' - విశ్వమంతటికీ ఆప్తుడు - అను పేరు పొందడమేగాక, వశిష్ఠులవారిచే 'బ్రహ్మఋషి' యని గౌరవింపబడినవారు కౌశికమునివర్యులు. అట్టి ఆ మహాముని, తన ఆశ్రమమందు, ఒకరోజు కలత చెందిన మనసుతో కూడినవారై కనబడ్డారు. శిష్యులకు వారికి కలిగిన ఆ స్థితికి కారణం అంతుబట్టలేదు. ముక్కోపియైన ఆతని చెంతకు వెడలి కారణమడిగి తెలుసుకోడానికి వారికి ధైర్యం చాలలేదు. అటువంటి సమయంలో దేవర్షియైన నారదులవారు తమ ఆశ్రమమునకు రావడం గమనించి, సంతోషించి, నారద మహర్షికి వందనముచేసి, సాదరంగా లోనికి ఆహ్వానించి, తమ గురువుగారైన విశ్వామిత్రుల చింతకు కారణమేమిటని ప్రశ్నించి, దానిని తొలగించి గురువుల కలతను తీర్చమని కోరారు.

ఆ శిష్యుల మొరనాలకించిన నారదులవారు, "మీరు భయపడవద్దు. దానిని తొలగించుటకే నేను వచ్చాను" అని బదులిచ్చి విశ్వామిత్రమహాముని వద్దకు వెళ్ళారు. ఆయన నారదులవారిని సగౌరవపూర్వకముగ ఆహ్వానించారు.

"బ్రహ్మర్షీ! మీరు ఎందులకు శోకముగనున్నారు?" యని ప్రశ్నించిన నారదునితో "ఓ మునివర్యా! నాయొక్క కోరికలన్నియూ తీరిపోయినప్పటికీ నా మనసు ఎల్లవేళలా ఏదో కలతతో ఊగిసలాడుచున్నది. ఏదో అర్థంకానటువంటి ఆలోచన నన్ను కట్టిపడవేస్తున్నది. మీరే దానిని పోగొట్ట సమర్థులు" అని బదులిచ్చారు విశ్వామిత్ర మహర్షి.

"ఎన్నెన్నో గొప్ప తపస్సులు గావించిన తమరు ఒక మానవమాత్రునిచే గావింపజాల నటువంటి అనేక ఘనకార్యములు

సాధించి, గొప్ప కీర్తి, ఘనతలను పొందారు. అయినప్పటికీ మీరు చేసిన ఒకానొక పాపం మిమ్ములను ఇలా కలచి వేస్తున్నది." అన్నారు నారదులు.

"నేను పాపకార్యం చేశానా? ముక్కాలములు తెలిసిన మీరే ఇలా పలుకవచ్చా!?"

- సశేషం

## హైదరాబాదు శాఖలో కార్యక్రమాలు

**ఫిబ్రవరి 2022-**

5 శని - శ్రీసద్గురుదేవుల మూర్తిప్రతిష్ఠ సప్తమవార్షికోత్సవము శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన

8 మంగళ - రథ సప్తమి- శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

12 శని- భీష్మ ఏకాదశి - శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

16 బుధ - మాఘ పూర్ణిమ - శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

25 శుక్ర - శ్రీగురుదశమి -శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

**మార్చి 2022**

1 మంగళ - మహాశివరాత్రి - శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

18 శుక్ర - ఫాల్గుణ పూర్ణిమ - శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం భక్తసమారాధన.

27 ఆది - శ్రీగురుదశమి - శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

# సమర్థ సద్గురునాథుని దివ్య చరిత్ర

## శ్రీ బాబు దినచర్య

- కీ.శే. విజయేశ్వరానంద ప్రసాద్

శ్రీ బాబు "అదేమిటి? లేవండి, లేవండి. క్షమించటమెందుకు? మీరేమి తప్పుచేశారు?" అన్నారు. వాళ్ళు అదే తెలియటం లేదండి. ఇంకా భోజనాలు సగమైనా అవకుండానే అన్నం నిండుకున్నది" అన్నారు. 'నేను అన్నీ సరిపోతాయో లేదో జాగ్రత్తగా చూసుకోండి' అంటే , 'నిన్నటికన్న రెట్టింపు జనం వచ్చినా సరిపడేటట్లు చేశా'మని చెప్పారు గదా?" అన్నారు."అది నిజమేనండి. నిన్న పాండుగారింటికి అయిదు వందల మంది వచ్చారు గదా! మనం వెయ్యి మందికి చేయిస్తే చాలకపోతుందా అని అలాగే చేయించామండి" అన్నారు వాళ్ళు. "ఓహో! అదా విషయం! భోజనం మొదలు పెట్టే ముందు భక్తులు **'అహం వైశ్వానరో భూత్వా'** అని తమలోని వైశ్వానరుణ్ణి ప్రార్థించుకుని మొదలు పెట్టారు గదా! మీరు మేము చేసింది చాలకపోతుందా" అనుకునేసరికి వారందరిలో ఉన్న వైశ్వానరుడికి "వీళ్ళు నన్ను యింత తక్కువగా అంచనా వేస్తారా!" అని కోపం వచ్చి చెలరేగి ఉంటాడు" అన్నారు.



వాళ్ళు లెంపలు వేసుకుని "క్షమించండి బాబూ! వారందరిలోని ఆ వైశ్వానరుడు తమరే అని గుర్తించలేక అహంకరించినందుకు మన్నించండి. ఈ ఆపద నుండి మమ్మల్ని గట్టెక్కించండి" అన్నారు. శ్రీ బాబు మీరు బాధ పడకండి. ఈపాటికి అన్నం ఉడికే ఉంటుంది. వెళ్ళి చూడండి" అన్నారు. వాళ్ళు బయటకు వచ్చేసరికి, అన్నం గుండిగ కూడా బయటకు వచ్చేసింది.

24-7-1967 : శ్రీ బాబు శ్రీశైలం వెళ్ళారు. 6.8.67న తిరిగి వచ్చారు.

19-8-1967 : శ్రావణ పూర్ణిమ. మాజేటి గోపాల్ గారింట్లో పూజ జరిగింది. శ్రీ బాబు ఆ రాత్రి బోధ చెప్పారు. "నాలుగేళ్ళ తరువాత మళ్ళీ యిక్కడికి వచ్చి పూజ, బోధ చెప్పటం జరుగుతున్నది. తల్లి తన పిల్లల్ని కోపగించింది అంటే వాళ్ళను మంచి దోవలో పెట్టటానికే గాని ఏ తల్లికీ తన పిల్లలపై కోపం ఉండదు. యశోదమ్మ కన్నయ్యను ఎన్నో విధాలుగా

ముద్దు చేసింది. అందులో, కన్నయ్యను కోప్పడినట్లుగా నటించి, ఆ నటనాగ్రేసర చక్రవర్తి బుంగమూతితో చేసే నటనను చూసి ఆనందించటం కూడా ఒక భాగమే. ఆ నటన కిశోరుడు మాత్రం తక్కువ తిన్నాడా? తను ఎంత అల్లరి చేసినా తనపై తల్లి కోపగించటం లేదని మూతులు విరిచే ముద్దరాండ్ర తృప్తి కోసం, కాస్త అమ్మకు చిరుకోపం తెప్పించి, లేని కోపం తెచ్చుకుంటున్న అమ్మ ముఖం చూసి తాను మురిసిపోతూ , ఆ ముద్దరాండ్రను మోహంలో ముంచెత్తే వాడు మన ముద్దుల కృష్ణయ్య. చూస్తే ఆ నాటకమే చూడాలి జన్మ తరించటానికి. ఆ నాటకం చూసే తరించారు గోపికలందరూ" అన్నారు.

21-8-1967 : పాండుగారింట్లో జరిగిన సమావేశంలో అహోబిల లక్ష్మీ నరసింహస్వామిని గూర్చిన ప్రసక్తి వచ్చింది. పరమ భక్తుడైన ప్రహ్లాదుని, అతని తండ్రి పెట్టిన కష్టాలు, యిసుమంతైనా చలించని అనురక్తితో కూడిన ప్రహ్లాదుని అనన్య భక్తి; అటు వైరంతోనైనా తనను త్వరలో చేరుకోవాలనే హిరణ్యకశ్యపుని వైర భక్తి - ఇద్దరూ తన బిడ్డలే; ఇద్దరూ వారి వారి తీరులలో తనను ఎడతెగకుండా స్మరించిన భక్తులే. రక్షణ ద్వారా ఒకరిని, శిక్షణ ద్వారా ఒకరిని, యిద్దరినీ ఒకేసారి తరింప జేయాలి.

అందుకోసం జగన్మాత, జగత్పిత అయిన ఆ నారాయణుడు సగము మానవ రూపము, సగము మృగ రూపము ధరించవలసి వచ్చింది. ఏ స్తంభంలో చూపించమంటాడో అని, అక్కడ ఉన్న అన్ని స్తంభాలలో యిరుక్కుని ఆ కాసేపూ సర్దుకోవలసి వచ్చింది. అది జగత్పిత భక్త వాత్సల్యము. తన బిడ్డల కోసం ఆయన పడే తపన యింతా అంతా కాదు. ఆ తపనలో వెయ్యో వంతు కూడా ఆ ప్రభువు అనుగ్రహం కోసమూ, తాను తరించటం కోసమూ మానవుడు తపన పడలేకపోతున్నాడే! అలా కర్మ బద్ధులై, సంసార సాగరంలో పడి కొట్టుకుపోతున్న అజ్ఞానుల గతి ఏమిటి?" అంటూ శ్రీ బాబు కన్నీరు పెట్టుకున్నారు. తమ తల్లి, తండి, గురువు, దైవము, సర్వము అయిన శ్రీ బాబు తమ ఉద్ధరణ కోసం పడుతున్న ఆవేదనను చూసి భక్తులందరూ ఎంతో దు:ఖ పరవశులైనారు.

- సశేషం

# విష్ణు  కథలు

-రమణ ప్రసాద్

(గత సంచిక తరువాయి)

## జనాబాయి

ఒక రాత్రి పెద్ద గాలివాన వచ్చింది. నామదేవుడి ఇంట్లో అందరూ నిదురిస్తూ ఉన్నారు. ఆ గాలివానకు ఇంటిపై ఉన్న పూరికప్పు ఎగిరిపోయే తరుణంలో పాండురంగడు తన చక్రాన్ని ఇంటిపై గొడుగులాగా నిలిపి ఇంటికప్పును మరమత్తు చేస్తుంటే అప్పుడే బయటకు వచ్చిన జనాబాయి ఈ అపూర్వ దృశ్యాన్ని తిలకించి ఆనంద భరితురాలు అయ్యింది. నామదేవులపై పాండురంగడు చూపిన ప్రేమకు ఆమె ఆశ్చర్యపోయింది. ఇంటి కప్పు సరిచేసి పాండురంగడు క్రిందికి దిగాడు. జనాబాయి స్వామి పాదాలపై పడింది.



"హే భక్తవత్సలా! నీ అపార కరుణ ఏమని కొనియాడగలను? నామదేవులవారి ఇంటికప్పును బాగుచెయ్యటానికి నువ్వు స్వయంగా వచ్చావా? నీ భక్తుల పై నీకు ఎంతదయ ఉన్నదో గ్రహించాను. నామదేవులవారిని నాకు గురువుగా నీవే ప్రసాదించావు. వారి పరిచర్య భాగ్యంతో ఈనాడు మీ దర్శనభాగ్యం నాకు కలిగింది." అని నమస్కరించింది జనాబాయి.

పాండురంగడు "జనా! నామదేవుడు నాకు అత్యంతప్రియుడు. బాల్యంనుండి నన్ను భక్తితో సేవిస్తున్నాడు. సదా భగవన్నామం చేస్తాడు. నామానికి దూరమైతే నీటి నుండి వేరుచేసిన చేపలాగా అల్లాడిపోతాడు. నన్ను చూడనిదే ఉండలేడు. నాకు నైవేద్యం పెట్టకుండా తను ఏమీ తినడు. నాకోసం అహోరాత్రులు తపించే నామదేవునికి కష్టం వస్తే నేను ఎలా తొలగించకుండా ఉంటాను.? అందుకే నామదేవునికి నిద్రా భంగం కాకుండా నేనే వచ్చి ఇంటి కప్పును సరిచేశాను" అన్నాడు పాండురంగడు.

పాండురంగడి నోటి నుండి వచ్చిన అమృత వాక్కులను విన్న జనాబాయి

శరీరం పులకరించింది. గద్గదస్వరంతో “హే భక్తవత్సలా! పాండురంగ విఠలా! నీ కృపను వర్ణింప ఎవరికీ తరముకాదు. నీకు సేవ చేసే భక్తులు ధన్యులు. హే కృపాసాగరా! ఈ దీనురాలిని రక్షించు. ఒక్క క్షణమైనా నేను నామస్మరణకు దూరం కాకుండా ఉండేటట్లు ఆశీర్వదించు. నీ దాసిగా ఈ జీవితం సాగిపోయేలా అనుగ్రహించు. నామదేవులవారికి పరిచర్య చేసుకొనే భాగ్యం సదా ఉండేటట్లు చెయ్యి” అని ప్రార్థించింది. నామదేవులవారు మేల్కొన్నారు. దేదీప్యమానంగా శోభిస్తున్న పాండురంగడిని దర్శించి స్వామికి సాష్టాంగనమస్కారం చేశారు.

“నామదేవా! నాకు చాలా ఆకలిగా ఉంది. జనాబాయి చేతి వంట తినాలని వచ్చాను. భోజనం తయారు చేయుమన్నాడు. భక్తులను అనుగ్రహించటానికై వచ్చిన ఆ స్వామికి ఆకలిదప్పులు ఎక్కడివి. నామదేవులవారు “స్వామీ! త్వరలో భోజనం సిద్ధం చేస్తాను. మీరు విశ్రాంతి తీసుకోండి అని స్వామికి పాదసేవ చేయసాగాడు.

జనాబాయి వంట పూర్తి చేసింది. పాండురంగనితో నామదేవులవారి కుటుంబ సభ్యులందరూ భోజనానికి కూర్చున్నారు. జనాబాయి వడ్డన చేస్తోంది. పాండురంగడు కూడా భోజనం చెయ్యటం ప్రారంభించాడు. జనాబాయి వంట ఇంట్లోకి వెళ్ళి దుఃఖంతో “హే పాండురంగా! నేను చేసిన నేరం ఏమిటి? నీ సన్నిధానంలో భుజించే అపూర్వ అవకాశానికి నోచుకోని అభాగ్యురాలిని” అని విచారిస్తుంటే, భక్తజన హృదయాంతరంగుడైన భగవానుడు జనాబాయి హృదయం లోని కోర్కెను గుర్తించాడు. “నామదేవా! నాకు కొంత విశ్రాంతి కావాలి. నేను తరువాత భోజనం చేస్తాను. నా ఆహారాన్ని భద్రపరచండి” అని చెప్పి వెళ్ళి పడుకున్నాడు. నామదేవులవారు స్వామికి పాదసేవ చేస్తుంటే, స్వామి నిద్రించినట్లు నటించారు. నామదేవులవారు వెళ్ళి పడుకున్నారు.

- సశేషం

# ప్రార్థన ప్రాముఖ్యత

- కాళీ ప్రసాద్

కలియుగంలో మానవులు తమ కర్మానుసారం ఎన్నో ఒడిదుడుకులను అనుభవిస్తారు. సుఖదుఃఖాల ఈ సంసార సాగరంలో మునిగి బయటపడే మార్గం తెలియక సతమతమవుతారు. ఈ సంసార సాగరాన్ని దాటడానికి ఉపయోగపడే మార్గాలలో ప్రార్థన ప్రముఖమైనది.

ప్రార్థన అనగా ప్రకృష్టంగా అర్థించడం అని అర్థం. ప్రార్థన మానవుణ్ణి చీకటి నుండి వెలుగులోనికి, అసత్యము నుండి సత్యవస్తువు కడకు, మృత్యువు నుండి అమృతత్వానికి నడిపిస్తుంది.

ప్రార్థన మనలోని ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించి ఒక రక్షణ కవచంగా మారి ఇహపర సుఖాలను కలుగ జేస్తుంది. శ్రీగురుదేవులు మనకు ప్రార్థన పద్ధతిని ప్రసాదించి, ఉదయం 5 నుండి 6 వరకు, సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు సమయాన్ని నిర్దేశించారు. ప్రార్థన మహాత్మ్యాన్ని ఈ క్రింది ఉదంతంలో చూద్దాం.....

శిరిడిలో ఒక ముస్లీం పహిల్వాన్ వుండేవాడు. అతను నియమిత సమయాల్లో తప్పని సరిగా ఖురాన్ లోని ఖల్మాను బిగ్గరగా చదివేవాడు. అది కర్ణకఠోరంగా వుండేది. కొంతమంది దీని గురించి సాయిబాబాకు ఫిర్యాదు చేశారు. 'అతనికి ఒక గయ్యాళి భార్య వున్నది. అలా చదవకపోతే ఆమె అతనిని, నన్ను కూడా బాధ పెడుతుంది' అన్నారు బాబా. గ్రామస్థులు ఆశ్చర్యంగా 'అతనికి పెళ్ళికాలేదు కదా! ఈ భార్య ఎవరు?' అన్నారు. 'మాయ అతని భార్య. అతను చేసే ప్రార్థన వలన ఆ మాయ అణిగి వుంటుంది' అన్నారు బాబా.

శ్రీగురుదేవులు ఎన్నోసార్లు క్రింద ఉదంతాన్ని చెబుతూనే వున్నారు. ముస్లీమ్స్ రోజుకి అయిదుసార్లు నియమిత సమయాలలో తప్పని సరిగా స్థలంతో నిమిత్తం లేకుండా రోడ్డు మీదైనా సరే వాళ్ళు ప్రార్థన చేస్తారు.

శ్రీబాబూజీ మహరాజ్ ప్రార్థనకు ఎంతో ప్రాముఖ్యతనిచ్చారు. ఉపనిషత్తుల సారం అంతా మన ప్రార్థనలోనే శ్రీగురుదేవులు మనకు అందించారు. ప్రార్థనలోనే మహా మంత్రాలు ఎన్నో వున్నాయని, దానిలో

ఏ ఒక్క మంత్రం ఎల్లవేళలా స్మరించినా మన జీవితం సార్థకం అవుతుంది అని శ్రీబాబు చెప్పారు. రెండు పూటలా శ్రద్ధగా, విశ్వాసంతో ప్రార్థన చేయడం వలన ఇహపర సుఖాలు కలుగుతాయి. సాధనకు ఎంతో ఉపయోగకరంగా వుంటుంది. శ్రీ గురుకృప మనలను వెన్నంటి కాపాడుతుంది. మనం దుష్కార్యాలు చేయకుండా, మనకి ఎవరూ హాని చేయకుండా కాపాడుతుంది. మనం చేయవలసినదల్లా క్రమం తప్పకుండా రెండు పూటలా ఎక్కడ వున్నా ఎలా వున్నా ప్రార్థన చేయాలి.

శ్రీ గురుదేవులు మన గృహమే ఆశ్రమం అని, కుటుంబ సభ్యులు అందరూ కలిసి ప్రతిరోజూ రెండు పూటలా ప్రార్థన చేసుకోవాలి, అలా చేయడం వలన గృహంలో సుఖశాంతులు కలుగుతాయి అని చెప్పారు.

**మహనీయుడగు బాబు మహిమలు వెలసిన**
**గృహమే కదా స్వర్గసీమ ఆశ్రమమే కదా స్వర్గసీమ**

**భక్తులందరు గూడి సామరస్యముతోడ**
**ఐక్యచిత్తముతోడ ఆరాధనలు చేయు ॥గృహ॥**

**అరిషట్కములు గెలిచి, ఐహికముల రోసి**
**శాశ్వతమగు మోక్ష సామ్రాజ్యమును గోరు ॥గృహ॥**

**మత భేదములు వీడి, మమతలు విడనాడి**
**పతితపావను కాళీప్రసాదు కీర్తించు ॥గృహ॥**

Printed, and Published by C.V. Ramana Babu, on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, and published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh. Editor - PALURI SIVA RAMA KALI PRASAD

## నవంబర్ 22 నుండి డిసెంబర్ 1 వరకు జరిగిన
## శ్రీ సద్గురు దేవుల 33వ పుణ్యారాధన మహోత్సవ దృశ్యములు





మహా మంగళ హారతి

శ్రీ మాతాజీ వారిచే తీర్థం స్వీకరిస్తున్న భక్తులు





ఊంజల సేవ

రథోత్సవం

REGD. NEWS MAGAZINE PERIODICAL
Posted on 5th and 6th of every month.

RNI No. : 37804/81
Postal Regd. No. : GTR/27/2021-2023

## నవంబర్ 22 నుండి డిసెంబర్ 1 వరకు జరిగిన శ్రీ సద్గురు దేవుల 33వ పుణ్యారాధన మహోత్సవ దృశ్యములు





బృందావనంలో శ్రీ సద్గురు దేవులకు
నమక చమక సహిత మహాభిషేకం

సామూహిక శ్రీ సద్గురు పాద పూజలు





మండల దీక్ష విరమణ సందర్భంలో జరిగిన గోపూజ, యాగం దృశ్యములు

If undelivered please return to
SAMARDHA SADGURU
Sri Kali Gardens Ashramam - 522 508,
Guntur Dist., A.P.